
# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 283 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | బుధవారం 03 డిసెంబర్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 283 03-12-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


కొనసాగుతోన్న వాయుగుండం

3 లో..

# అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు

- అందుబాటులోకి 20,494 ఎకరాలు
- అమరావతిలో రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు
- 7 గ్రామాల్లో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణకు ఆదేశాలు

అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**రాజధాని అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 16,666.57 ఎకరాల పట్టా, అసైన్డ్ భూమి సమీకరణ చేసేందుకు ఆదేశాలు ఇచ్చింది. పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని 4 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయనున్నారు. వైకుంఠపురంలో 1,965 ఎకరాలు, పెదమద్దూరులో 1,018 ఎకరాల పట్టా భూముల సమీకరణ చేయనున్నారు. యండ్రాయి గ్రామ పరిధిలో 1,879 ఎకరాలు పట్టా, 46 ఎకరాల అసైన్డ్ ల్యాండ్, కర్లపూడి లేమల్లే గ్రామంలో 2,603 ఎకరాలు పట్టా భూమి, 51 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరించనున్నారు.**

గుంటూరు జిల్లా తుల్లూరు మండలంలోని 3 గ్రామాల పరిధిలో భూ సమీకరణ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. వడ్డమానులో 1,763.29 ఎకరాల పట్టా భూమి, 4.72 అసైన్డ్ ల్యాండ్



సమీకరించనున్నారు. హరిశ్చంద్రాపురంలో 1,448.09 ఎకరాలు పట్టా, 2.29 అసైన్డ్ ల్యాండ్ సహా పెదపరిమిలో 5,886.18 ఎకరాల పట్టా భూమి సమీకరణ చేయనున్నారు. 7 గ్రామాల్లో కలిపి పట్టాభూమి 16,562.52 ఎకరాలు, 104.01 ఎకరాల అసైన్డ్ భూమిని సమీకరణ చేయనున్నారు. ఈ భూసమీకరణ బాధ్యతను సీఆర్?డీఏ కమిషనర్?కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 7 గ్రామాల పరిధిలో 3,828.30 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూములను

- తరువాయి 2లో..



## మొంథా తుపానుతో ఏపీకి
# తీవ్ర పంట నష్టం

- 'మొంథా' వల్ల నష్టం రూ.6,352 కోట్లు
- కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రులు లోకేష్, అనిత భేటీ
- తుపాను నష్టంపై నివేదిక అందజేత

న్యూఢిల్లీ డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఇటీవల మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో రూ.6,352 కోట్ల మేర నష్టం వాటిల్లిందని విద్యా, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్, హెూంమంత్రి అనిత తెలిపారు. మంగళవారం

- తరువాయి 2లో..





## దేశంలో 1:811గా
# వైద్యులు-జనాభా నిష్పత్తి

న్యూఢిల్లీ డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

దేశంలో వైద్యులు-జనాభానిష్పత్తి 1:811 అని కేంద్రం పార్లమెంటుకు మంగళవారం తెలిపింది. సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్యమంత్రి రాజ్యసభలో సమర్పించిన లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. అల్లోపతి మరియు ఆయుష్ ( ఆయుర్వేదం, యోగా, ప్రకృతి వైద్యం,యునాని, సిద్ధ మరియు హెూమియోపతి)ల్లో 80శాతం నమోదిత వైద్యులు అందుబాటులో ఉన్నారని ఊహిస్తే, దేశంలో వైద్యులు-జనాభా నిష్పత్తి 1:811గా అంచనా వేయబడిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో 13,88,185 మంది నమోదిత అల్లోపతి వైద్యులు ఉన్నారని, ఆయుష్ వైద్య విధానంలో 7,51,768మంది రిజిస్టర్డ్ ప్రాక్టిషనర్లు ఉన్నారని కేంద్ర ఆరోగ్యమంత్రి జె.పి.నడ్డా తెలిపారు. దేశంలో మెడికల్ కాలేజీలు, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పిజి వైద్య సీట్లు గణనీయంగా పెరిగాయని అన్నారు. 2014 నుండి మెడికల్ కాలేజీల సంఖ్య 387 నుండి 818కి, యుజి సీట్లు 51,348 నుండి 1,28,875కి, పిజిసీట్లు 31,185 నుండి 82,059కి పెరిగాయని అన్నారు.

- తరువాయి 2లో..

## వినియోగదారే..
# విద్యుత్ ఉత్పత్తిదారు

- ప్రభుత్వ భవనాలపై విస్తృత స్థాయిలో సౌర విద్యుత్ ఉత్పత్తి
- ఫెర్రో అల్లాయ్స్‌కు మరో ఏడాది ప్రోత్సాహకాలు పొడిగింపు
- ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు
- రాష్ట్రంలో 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు
- ఎనర్జీ రంగంలో ఒప్పందాలు 60 రోజుల్లో కార్యారూపం దాల్చాలి
- పీపీఏల రద్దుతో ప్రజలపై రూ.9 వేల కోట్ల భారం మోపిన గత పాలకులు
- విద్యుత్ వ్యవస్థల సమర్ధ నిర్వహణతో భారాన్ని జీరో చేశాం
- విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది పాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కీలకమైన పరిశ్రమలుగా వీటిని గుర్తించి మరో ఏడాదిపాటు ప్రోత్సాహకాలను పొడిగిస్తున్నట్టు సీఎం ప్రకటించారు. తద్వారా ప్రభుత్వంపై

- తరువాయి 2లో..

## 'స్క్రబ్ టైఫస్' జ్వరాలతో...
# ఆందోళన చెందక్కర్లేదు


- చిన్న నల్ల మచ్చ శరీరంపై గుర్తిస్తే వైద్యులను వెంటనే సంప్రదించాలి
- వర్షాకాలంలో చిగ్గర్ మైట్ (కీటకం) ప్రభావం ఎక్కువ
- ఆరోగ్య ఉప కేంద్రాల్లోనూ అందుబాటులో ఉన్న మందులు
- లక్షణాల ఆధారంగా డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలతో ప్రథమ చికిత్స
- పరిసరాలు శుభ్రంగా ఉండాలి
- చేతులు, కాళ్లు పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలి
- అధికారులతో సమీక్షించిన మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్



అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్క్రబ్ టైఫస్ జ్వరాలవల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని రాష్ట్ర వైద్య,

- తరువాయి 2లో..






## అక్రమతవ్వకాలు
# ఆర్టీజీఎస్‌తో గుర్తించండి

### ఉత్తరాంధ్ర కేంద్రగా మెటల్ పరిశ్రమల క్లస్టర్ సమీక్షా సమావేశంలో సిఎం చంద్రబాబు

అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

గనుల అక్రమ తవ్వకాలను ఆర్టిజిఎస్ వ్యవస్థతో గుర్తించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. లీజు పొందిన ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో తవ్వకాలు జరిపితే గుర్తించేందుకు డ్రోన్, శాటిలైట్ చిత్రాలను వినియోగించుకోవాలని సూచించారు. సచివాలయంలో గనుల శాఖపై సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గనుల ద్వారా వచ్చే ఆదాయం

- తరువాయి 2లో..



## స్నేహపూర్వక పెట్టుబడులకు
# ఏపీ సరైన గమ్యస్థానం

- 2 రోజుల పాటు ముంబయిలో జరిగిన 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025లో పలువురు ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ ముంబయి పర్యటన

అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

డిసెంబర్ 1,2 తేదీల్లో ముంబయిలో జరిగిన ప్రతిష్టాత్మక 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ -2025 వేదికగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి చలనచిత్ర, పర్యాటక రంగాలను కీలక సాధనాలుగా వినియోగించుకోవాలని రెండో రోజు మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట తమదైన శైలిలో ఇన్వెస్టర్లకు దిశానిర్దేశం చేసి పెట్టుబడులను ఆహ్వానించారు. తీర ప్రాంతాల నుండి సినీ కారిడార్ల వరకు సంబంధించిన అన్ని రంగాలలో భారతదేశ పర్యాటక, సృజనాత్మక ఆర్థికవ్యవస్థలో కొత్త మార్గాన్ని నిర్దేశించిన ఈ సమ్మిట్ లో ప్రపంచ పెట్టుబడిదారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని, పెట్టుబడిదారులకు

- తరువాయి 2లో..

## నేడు సాంస్కృతిక సంబరం..
# కళల సౌరభం

- 'ఉద్భవ్-2025'కు సర్వం సిద్ధంలి
- 3 రోజుల పండుగకు తరలివచ్చిన అడవి బిడ్డలులి
- పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వ ఏర్పాట్లు
- ఆంధ్రప్రదేశ్ లో తొలిసారి జాతీయ స్థాయి ఉత్సవాలులి
- ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్‌లి
- గిరిజన సంస్కృతి చాటే విధంగా మస్కట్ గా 'క్రిష్' ఏర్పాటులి
- బుధవారం ఉదయం 10గం.లకు కేఎల్ యూనివర్శిటీలో ఆరంభంలి
- హాజరుకానున్న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, అధికారులు, చిన్నారులు

అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మరో అద్భుతమైన వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేదిక కాబోతోంది. గిరిజన విద్యార్థుల ఆటపాటలు, వారి సంస్కృతి సంప్రదాయాలు ఒకే వేదికపై కనువిందు చేయనున్నాయి. అడవిబిడ్డలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పేందుకు 'ఉద్భవ్-2025'




సిద్ధమైంది. గిరిజన సంస్కృతి, కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా అమరావతి రాజధానిలోని కేఎల్ యూనివర్శిటీలో మూడు రోజుల పాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

**ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్**

జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలు ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో

- తరువాయి 2లో..

## సరికొత్త ఆవిష్కరణలకు
# పట్టం కడదాం..

- గుర్తింపు, భద్రత, ప్రోత్సాహంపై దృష్టి
- కొత్త ఆవిష్కరణలను గుర్తించిన వెంటనే పేటెంట్
- స్టార్టప్ లకు ప్రోత్సాహం, పారిశ్రామిక అనుసంధానం ముఖ్యం
- రక్షణకు భరోసా ఇస్తే సమాజం నుంచి కొత్తతరం ఆవిష్కర్తలు బయటికి వస్తారు
- శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రోత్సాహం, నిధులు సమకూర్చడం కీలకాంశం
- గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో భాగస్వామ్యానికి కృషి
- శాస్త్ర, సాంకేతిక శాఖ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం

అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



గ్రామ స్థాయిలో సరికొత్త ఆవిష్కరణలకు గుర్తింపు, భద్రత, ప్రోత్సాహం అనే అంశాలపై దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులకు స్పష్టం చేశారు . నూతన ఆవిష్కరణలను గుర్తించి తక్షణం పేటెంట్ హక్కు కల్పించడంతోపాటు వారి ఎదుగుదలకు కావాల్సిన ప్రోత్సాహం అందించగలిగితే గ్రామ స్థాయి నుంచి కొత్త తరం ఆవిష్కర్తలను బయటకు తీసుకురావచ్చని

- తరువాయి 2లో..

జనరల్ న్యూస్
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# మొంథా తుపానుతో ఏపీకి తీవ్ర పంటనష్టం



నాడిక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రులు లోకేష్, అనిత, టిడిపి ఎంపిలు భేటీ అయి తుపాను నష్టంపై నివేదికను అందజేశారు. తుపాను కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా మౌలిక సదుపాయాలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. 'మొంథా తుపాను మొత్తం 24 జిల్లాల్లోని 443 మండలాల పరిధిలో 3,109 గ్రామాలను ప్రభావితం చేసింది. సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టాన్ని చవిచూశారు. అక్టోబరు 28 రాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటింది. ఆ సమయంలో గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలులతో భారీ వర్షం పడటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్ర ప్రభుత్వం వెనువెంటనే అప్రమత్తమై 1.92 లక్షల మందిని 2,471 పునరావాస శిబిరాలకు తరలించింది. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు, పాలు, ఇతర వస్తువులను అందించింది. ప్రతి ప్రభావిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3 వేలు అందించాం. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కూలిన చెట్ల తొలగింపు, తాత్కాలిక నివాస సౌకర్యాలు, నీటి సరఫరా పునరుద్ధరణ వంటి పలు చర్యలు చేపట్టింది. తక్షణ సహాయం కింద రూ.60 కోట్ల ఆర్థిక సహాయం అందించింది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.271 కోట్లు, గృహ నష్టం రూ.7 కోట్లు, రహదారులు, మౌలిక సదుపాయాలకు రూ.4,324 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.41 కోట్లు, నీటి వనరులు, నీటి పారుదల ప్రాజెక్టులకు రూ.369 కోట్లు, శాశ్వత నిర్మాణాలకు రూ.1,302 కోట్లు, సామూహిక ఆస్తులకు రూ.48 కోట్ల మేర నష్టం వాటిల్లింది. మొత్తం రూ.6,356 కోట్ల నష్టంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం రూ.902 కోట్లు తక్షణ ఉపశమనం, తాత్కాలిక పునరుద్ధరణ కోసం అర్హమైనవి. తాము సమర్పించిన నివేదికపై కేంద్ర మంత్రుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన కూడా జరిపింది' అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### వ్యవసాయ రంగంపై ప్రభావం

'తీర, డెల్టా ప్రాంతాల్లో నిరంతర వర్షపాతం, ఎక్కువ కాలం పంట నీట మునగటం కారణంగా వ్యవసాయ పంటలకు భారీగా నష్టం సంభవించింది. సుమారు 1.61 లక్షల హెక్టార్ల పంటలు (వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ, కంది పప్పు, సిరిధాన్యాలు మొదలైనవి) దెబ్బతిన్నాయి. 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. ఉత్పత్తి నష్టాలు సుమారు 4.36 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. పంటలతో పాటు చెరువులు, కాలువలు, పుంత రోడ్లు దెబ్బ తినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు' అని మంత్రి లోకేష్ తెలిపారు.

### పండ్ల తోటలు, ఉద్యాన పంటలపై ప్రభావం

'సుమారు 6,250 హెక్టార్లలో (33 శాతం కంటే అధికం) అరటి, బొప్పాయి, కొబ్బరి, పసుపు, మిరప, కూరగాయలు, పూలు, ఉద్యానవన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విపత్తు వల్ల తోటల మద్దతు నిర్మాణాలు ధ్వంసమై రైతులకు జీవనోపాధి సవాళ్లను సృష్టించింది. తోటలకు అనుబంధ మౌలిక సదుపాయాలు నర్సరీలు, షేడ్‌నెట్‌లు, వ్యవసాయ చెరువులు, నిల్వ గదులు, చిన్ననీటి వనరులు కూడా తీవ్రమైన నష్టాన్ని చవిచూశాయి' అని మంత్రి లోకేష్ తెలిపారు.

### జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో లోకేష్ భేటీ

జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులతో మంత్రి లోకేష్ ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని విశాఖపట్నం వద్ద దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ అభివృద్ధిపై చర్చించారు. ఇందుకు సంబంధించి అభివృద్ధి ప్రణాళికను ఖరారు చేశారు. దీనిని జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయనున్నారు. ఈ సమావేశంలో కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జిఎంఆర్ సంస్థ సీనియర్ అధికారులు ఎస్‌జికె కిషోర్, సి ప్రసన్న, పియుష్ నాయుడు, టిడిపి ఎంపిలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో 2వ విడత భూసమీకరణకు ఆదేశాలు

కలుపుకుంటే మొత్తం 20,494 ఎకరాల భూమి అందుబాటులోకి రానుందని ఆదేశాల్లో ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని సీఆర్?డీఏ కమిషనర్?ను ప్రభుత్వం ఆదేశించింది. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

### 2వ విడత భూమిలో నూతన నిర్మాణాలేంటి?

రెండో విడతలో సేకరించిన భూములలో ప్రధానమైనవి నిర్మించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అవి అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేస్టేషన్?, రైల్వేలైన్? నిర్మాణాలు చేయనున్నారు. వీటన్నింటికి మార్గం సుగమమైంది. దీనితోపాటు రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న ఉత్తర–దక్షిణం, తూర్పు, పడమర రహదారులు ఇన్నర్ రింగ్‌రోడ్డుతో అనుసంధానం కానున్నాయి.

### ఉపాధి పెరిగే అవకాశాలు

అమరావతి నగర పరిధి విస్తరిస్తుండటం వల్ల పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలకు భూముల కేటాయింపునకు స్థలాలు అందుబాటులోకి రానున్నాయి. దీని వల్ల పెట్టుబడులు పెట్టాడానికి వ్యాపారవేత్తలు ముందుకొస్తున్నారు. దీని వల్ల రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధి అవకాశాలు పెరగుతాయని చర్చ జరుగుతుంది. ఈ విధంగా అమరావతిని నవ్యాంధ్రా రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.

# వినియోగదారే.. విద్యుత్ ఉత్పత్తిదారు



రూ.1,053 కోట్ల భారం పడనుంది. మంగళవారం సచివాలయంలో విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితి, పీఎం కుసుమ్, ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ పథకం, విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యయం తగ్గింపు తదితర అంశాలపై ఉన్నతాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకించి విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలను 2029 నాటికి 9.20 శాతం నుంచి గణనీయంగా తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాలు కుదుర్చుకోవాలని సీఎం సూచించారు. పీఎం కుసుమ్ సహా ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ ప్రాజెక్టు కింద 4,792 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు 483కు పైగా ప్రభుత్వ భవనాలపై సౌర ఫలకలను ఏర్పాటు చేసి 150 మెగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా విద్యుత్ పొదుపు చేసేలా ఉపకరణాలు వినియోగించేందుకు అవగాహనా కార్యక్రమాల్ని చేపట్టాలని సీఎం సూచించారు.

#### ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు 60 రోజుల్లో కార్యాచరణ

రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన సంస్థలు ఐస్(ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ) పాలసీ ద్వారా 60 రోజుల్లోనే తమ కార్యాచరణను ప్రారంభించేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించి అనుమతులు జారీ చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ ఓ న్యూ ఎనర్జీ హబ్‌గా మారాలని వ్యాఖ్యానించారు. ఈ రంగంలో వినూత్న ఆవిష్కరణలు రావాల్సి ఉందని అన్నారు. అలాగే విద్యుత్ సంస్థలు రుణ సమీకరణలో వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు. విద్యుత్ కొనుగోళ్లలోనూ వ్యయం తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో యూనిట్‌కు 20 పైసల చొప్పున కొనుగోలు వ్యయం తగ్గించినట్టు సీఎస్ కె.విజయానంద్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈపీఎంఎస్ విధానంతో నిరంతరం పర్యవేక్షణ ద్వారా రూ.400 నుంచి 500 కోట్ల మేర పొదుపు చేయగలిగామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఒప్పందాల ద్వారా కొనుగోలు వ్యయం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలకు, వాణిజ్యం, గృహ అవసరాలు, వ్యవసాయ రంగానికి జరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషించాలని.. డిమాండ్‌కు తగినట్టుగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పీఎం కుసుమ్ కింద దేవాదాయ, జలవనరుల శాఖలకు చెందిన భూముల్లో విద్యుత్ ఉత్పత్తి చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. వినియోగదారులే విద్యుత్ ఉత్పత్తి చేయటం ద్వారా తాము వినియోగించుకున్న అనంతరం మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం ఆర్జించేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు. పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగానే సోలార్ రూఫ్ టాప్ పథకం కింద సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. బీసీ వినియోగదారుకు 3 కిలోవాట్ల వరకూ రూ.20 వేల సబ్సిడీ అమలు చేసేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

#### వెయ్యి ఈవీ బస్సుల కొనుగోలు

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయం పై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని, కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు.

#### గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలను పెంచకుండానే ఆ భారాన్ని జీరో చేయగలిగామని సీఎం వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ ఏటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.

# 'స్క్రబ్ టైఫస్' జ్వరాలతో... ఆందోళన చెందక్కర్లేదు

ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. సాధారణ జ్వరాల్లో ఇదొకటని పేర్కొన్నారు. జ్వరం వచ్చి మూడురోజుల వరకు తగ్గకుంటే రక్త పరీక్షల ద్వారా మలేరియా, డెంగీ లాంటి జ్వరాల మాదిరిగానే స్క్రబ్–టైఫస్ ను కూడా గుర్తిస్తారని తెలిపారు. అలాగే. చిన్న నల్ల మచ్చ (దద్దురు మాదిరిగా) శరీరంపై కనిపించి, జ్వరం వచ్చినట్లయితే స్క్రబ్ టైపస్ గా అనుమానించవచ్చునని తెలిపారు. కొన్ని కేసుల్లో నల్ల మచ్చ కనిపించకపోవచ్చునని చెప్పారు. జ్వరాలకు గురైన వారి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షించినప్పుడు కొన్ని స్క్రబ్ టైఫస్ కేసులు వస్తున్నాయని చెప్పారు. మరణాలు ఇంతవరకు నమోదుకాలేదని పేర్కొన్నారు. స్క్రబ్–టైపస్ జ్వరాల కేసుల నమోదు, తీసుకోవల్సిన చర్యలపై మంత్రి శ్రీ సత్యకుమార్ వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, ఇతర అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పరిస్థితులపై అధికారులు మంత్రి సత్యకుమార్ కు వివరించారు. ఈ జ్వరాలకు ఉపయోగించే మందులు ఉప ఆరోగ్య కేంద్రాల్లో (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్) అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జ్వరాల లక్షణాలు, చికిత్స, అనుసరించాల్సిన ఇతర పద్ధతులపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు పంపినట్లు కార్యదర్శి మంత్రికి వివరించారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఓ పత్రికా ప్రకటన జారీచేసింది.

#### వర్షాకాలంలో ఈ జ్వరాలు ఎక్కువ

ఈ కేసులు ముఖ్యంగా వర్షాకాలంలో ఈ జ్వరాలు అధికంగా నమోదవుతున్నాయి 2023లో 579, 2024లో 803 కేసులు బయటపడ్డాయి. ఈ ఏడాది నవంబరు 30వ తేదీ వరకు 736 స్క్రబ్ టైపస్ కేసులు గుర్తించారు. కాకినాడ, చిత్తూరు, విశాఖ, కడప, నెల్లూరు, కర్నూలు, విజయనగరం, గుంటూరు, తిరుపతి, శ్రీకాకుళం, అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య, ఏలూరు, కృష్ణా, నంద్యాల, ఎన్టీఆర్ (149 నుంచి ఒకటి మధ్య) జిల్లాల్లో కేసులు రికార్డయ్యాయి.

#### కీటక%శీ%కుట్టిన చోట

కీటకం కుట్టినచోట నల్లటి మచ్చ లేదా దద్దుర్లు ఉంటే జ్వరం, తలనొప్పితోపాటు శరీరంపై కీటకం కుట్టిన చోట మాత్రమే నల్ల మచ్చ ఏర్పడుతుంది. వీటితోపాటు కండరాల నొప్పులు ఉంటే స్క్రబ్–టైపస్ కింద అనుమానించాలి. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కలిగిన చిగ్గర్ మైటు అనే కీటకం మనుషులను కుడుతుంది. ఈ క్రమంలో దానిలో ఉండే లాలాజలం (ఓరియెంటియా తుత్సుగముషి అనే బ్యాక్టీరియా) రక్తంలోనికి ప్రవేశించి ఇన్ఫెక్షన్కు కారణమవుతుంది. ముఖ్యంగా ఎలుకలు సంచరించే ప్రదేశాల్లో ప్రభావితమయ్యే కీటకాలు మనుషులను కుట్టడంవల్ల స్క్రబ్ టైఫస్ వస్తుంది. దట్టమైన చెట్లు, వ్యవసాయ భూముల పక్కనే నివసించే వారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అధికంగా రాత్రి సమయాల్లో ఈ పురుగులను మనుషులను కుడుతుంటాయి.

#### వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు జాగ్రత్తగా ఉండాలి

సదరు వ్యక్తులకు ఇతర జబ్బులు ఉన్నట్లయితే.. దీని ప్రభావం ఇంకాస్త ఎక్కువగా చూపించే అవకాశం ఉంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని వైద్యులు తెలిపారు. ఊపిరితిత్తులు, కిడ్నీలు, మెదడు, కాలేయం, ఇతర అవయవాలపై ప్రభావం కనిపిస్తోంది. జ్వరం, ఇతర లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించి మందులను వాడాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు. పీహెచ్సీ, ఇతర ఆసుపత్రుల వైద్యుల సిఫార్సు మేరకు వచ్చిన రోగుల నుంచి సేకరించిన రక్త నమూనాలను బోధనాసుపత్రులు, జిల్లా పబ్లిక్ హెల్త్ లేబరేటరీల్లో పరీక్షిస్తున్నారు.

#### పీహెచ్సీ వైద్యులకు అవగాహన

ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మలేరియా, డెంగీ, టైఫాయిడ్ జ్వరమా? కాదా? అని రోగులను పరీక్షించి, నిర్ధారిస్తున్నారు జ్వరం తగ్గకుండా ఉంటే... రోగి లక్షణాలు అనుసరించి తదుపరి పరీక్షలు (స్క్రబ్ టైపస్ వంటి) పరీక్షల కోసం వైద్యులు సిఫార్సు చేస్తారు. స్క్రబ్ టైఫస్ జ్వరాల విషయంలో ట్రీటుమెంటుపరంగా ఏ విధంగా వ్యవహరించాలన్న దానిపై జిల్లా అధికారుల ద్వారా పీహెచ్సీ వైద్యులకు సూచనలు వెళ్లాయి.

#### ప్రథమ చికిత్స కింద డాక్సిసైకిలిన్, అజిత్రోమైసిన్ మాత్రలు

స్క్రబ్–టైఫస్ బారినపడిన జ్వర పీడితులకు ప్రధానంగా ఇచ్చే డాక్సిసైక్లిన్, అజిత్రోమైసిన్ మాత్రలు ఉప ఆరోగ్య కేంద్రాల్లో (హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్) అందుబాటులోనే ఉన్నాయని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ పద్మావతి తెలిపారు.

#### ముందస్తు జాగ్రత్తలు

పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండాలి పొలం పనులకు వెళ్లే వారు రబ్బరుతో తయారుచేసే షఉలు ధరిస్తే మంచిది. దీనివల్ల పాము కాటుల నుంచి కూడా రక్షణ పొందొచ్చు. పాత మంచాలు, పరుపులు, దిండ్లు వారానికి ఒకసారి శుభ్రం చేసుకోవడం మంచిది. నివాసం ఉండేచోట ఎలుకలు సంచరించకుండా చూసుకోవాలి. నేలపై నిద్రించే సమయంలో దుప్పట్లు ఉపయోగించాలి

#### 1890లో తొలిసారిగా జపాన్ లో గుర్తింపు

స్క్రబ్ టైఫస్ 1899లో తొలిసారిగా జపాన్ లో గుర్తించారు. 1930 నుంచి భారత్ లో ఈ జ్వరాల కేసులు నమోదవుతూ వచ్చాయి. రాష్ట్రంలో దీని ప్రభావం తక్కువగా ఉంది. 2021 నుంచి ఐడీఎస్పీ (ఇంటిగ్రేటెడ్ డీసిజ్ సర్వైలెన్స్ ప్రోగ్రాం) పోర్టల్ పని చేయడం ప్రారంభించింది. అప్పటి నుంచి ఈ కేసులు నమోదుచేస్తున్నారు.

# అక్రమతవ్వకాలు ఆర్టీజిఎస్‌తో గుర్తించండి

విషయంలో ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న పరిణామాలను అంచనా వేసుకోవాలన్నారు. అధిక ఆదాయాన్ని పొందుతున్న రాష్ట్రాల్లో ఒడిశా మొదటి స్థానంలో ఉందని, ఆ రాష్ట్రంలో ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారో గమనించి, వాటిని రాష్ట్రంలో అమలు చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గనుల నుంచి వచ్చే వివిధ ఖనిజాలకు సంబంధించి ముడి సరుకును ఇతర దేశాలకు ఎగుమతి చేయడంతోపాటు, ఆ ఖనిజాలకు విలువ జోడించడంతో దేశీయంగా వాటిని వినియోగించుకుని, మరింత ఆదాయం వచ్చేలా చేయాలన్నారు. ఉత్తరాంధ్ర కేంద్రంగా మెటల్‌కు సంబంధించిన క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విశాఖలో ఏర్పాటు చేయబోయే పరిశ్రమలకు అవసరమైన మెటీరియల్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో లభిస్తున్న లైమ్ స్టోన్, బీచ్ శాండ్, ఐరన్ ఓర్, మాంగనీస్, క్వార్జ్, సిలికా శాండ్, క్లేస్, గ్రానైట్ సహా వివిధ ఖనిజాలు ఏపీ ఉత్పత్తులకు ముడి సరుకుగా ఉపయోగపడతాయనే అంశాన్ని విశ్లేషించాలని సూచించారు. ఆ మేరకు ఏపీ ఖనిజాలను నేరుగా వినియోగించవచ్చు, ఏపీ ఖనిజాలకు విలువ జోడించాలనే విషయాలను గుర్తించాలన్నారు. సిమెంట్, ఫ్యాక్టరీలు ఇప్పటికే లైమ్ స్టోన్ ఖనిజాన్ని తీసుకుంటున్నాయని, అదేవిధంగా ఐరన్ ఓర్ స్థానికంగా స్టీల్ పరిశ్రమలు వినియోగించుకుంటున్నాయన్నారు. బీచ్ శాండ్ ద్వారా టైటానియం ఉత్పత్తులు, మాంగనీస్ ఖనిజం ద్వారా ఫెర్రో ఎల్లాయిస్ ఉత్పత్తులు, క్వార్జ్, సిలికా శాండ్ ద్వారా సోలార్ ప్యానెళ్లు, సోలార్ పివి సెల్స్, గ్లాస్ ఉత్పత్తి, గ్రానైట్ ద్వారా కటింగ్, పాలిషింగ్ పరిశ్రమలు వస్తాయన్నారు. విలువ జోడించే పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా గనుల శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనతే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకంలో, ఏపీ కంపెనీలకు వర్తిస్తుందో చూసి ఆయా కంపెనీలకు ఇన్సెంటీవ్ ఇచ్చేలా కేంద్రంతో సంప్రదింపులు జరుపుదామన్నారు. అప్పుడే రాష్ట్రానికి మరింత ఆదాయం పెరుగుతుందని, వీటితోపాటు ఫ్యూచరిస్టిక్ మినరల్స్‌పై దృష్టి సారించాలని, నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని సూచించారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్, మెటల్ వంటి వాటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఆదేశించారు. నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అభ్యమవుతాయన్నారు. సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా చూడాలన్నారు. సింగిల్ విండో విధానంలో నేరుగా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి.. మెటీరిల్‌ను సిఆర్డీఎకు పంపాలని ఆదేశించారు. మధ్యలో ఎవరైనా ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక సరఫరా విషయంలో సంతృప్త స్థాయి మరింత పెరగాలని, రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులు, సిసి కెమెరాలతో నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, గునుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

స్నేహపూర్వక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా చలనచిత్ర నిర్మాణం, పర్యాటక రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పెట్టుబడి అవకాశాలను, కల్పించే ప్రోత్సాహకాలు, రాయితీలపై ఇన్వెస్టర్లకు స్పష్టతనిచ్చారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను %వి%2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 ను పంచుకున్నారు. ఈ ప్రణాళికలో కీలకమైన సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ,డీప్ టెక్నాలజీల పాత్రను వివరించారు. ఏపీ టూరిజం కొత్త పాలసీ 2024%-%29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలు ప్రత్యేకంగా అక్కడికి వచ్చిన ఇన్వెస్టర్లతో భేటీ అయి వివరించారు. రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత , ఫిల్మ్ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయడానికి విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామని, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను వివరించారు.యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ రంగాలలో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఏఐ, ఎక్స్ ఆర్ టెక్నాలజీలు మరియు క్లౌడ్ మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం "ఆంధ్ర వ్యాలీ"గా మారుస్తామని ప్రకటించారు. అదే విధంగా సినిమా షఉటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త "సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ" ని త్వరలో తీసుకురానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు. రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏ కు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్ లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియో ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

# నేడు సాంస్కృతిక సంబరం.. కళల సౌరభం

జరగడం తొలిసారి. బుధవారం ఉదయం 10గం.లకు అట్టహాసంగా ప్రారంభమయ్యే ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్ హాజరవుతున్నారు. విద్యార్థుల పోటీల కోసం మొత్తం 12 వేదికలను సిద్ధం చేశారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, కళలకు సంబంధించి ఏకంగా 35 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. నాటకాలు, గాత్ర సంగీతం, వాయిద్యం, జానపద సంగీతం, భక్తి, దేశభక్తి, నృత్యం, లలిత సంగీతం, క్విజ్, సాంప్రదాయ గిరిజన నృత్యం వంటి విభాగాల్లో ప్రతిభ చూపేందుకు చిన్నారులు ఉత్సాహం కనబరుస్తున్నారు.

#### తరలివచ్చిన మినీ భారతం

గిరిజన ప్రాంతాల పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. ఇది గిరిజన బిడ్డలకు దక్కిన అద్భుతమైన అవకాశం. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేందుకు దాదాపు 22 రాష్ట్రాల నుంచి 1800పైగా చిన్నారులు తరలివచ్చారు. డిసెంబర్ 3,4,5 తేదీలలో మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో 6 నుంచి 12వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తమ ప్రతిభ చాటనున్నారు. మన రాష్ట్రంలోని 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి ఎంపికైన 110 మంది ప్రతిభావంతులు కూడా తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించేందుకు సమాయత్తమయ్యారు.

#### తొలిరోజు కార్యక్రమాలివే..

అంగరంగ వైభవంగా నిర్వహించనున్న 6వ జాతీయ స్థాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈఎమ్ఆర్ఎస్) సాంస్కృతిక ఉత్సవాలకు కేంద్ర మంత్రులు సహా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఛైర్ పర్సన్ లు, ఐఎఎస్ లు పాల్గొననున్నారు. తొలిరోజు కార్యక్రమం.. ముందు అతిథులను వేదికపై ఆహ్వానించిన అనంతరం ప్రారంభ గీతంతో మొదలవుతుంది. గిరిజన శాఖకు చెందిన కార్యదర్శి, కమిషనర్ ల ప్రారంభోపన్యాసాలు ఉంటాయి. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రసంగిస్తారు. అనంతరం కేంద్ర మంత్రి ఓరమ్ కీలకోపన్యాసం ఉంటుంది. అనంతరం వేదికపైకి వచ్చిన అతిథులకు చిరుసన్మానం, పురస్కార ప్రదానం ఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలతో తొలిరోజు ఉత్సవం ముగుస్తుంది.

లిప్రత్యేకాకర్షణగా మస్కట్ 'క్రిష్'లి గిరిజన సంస్కృతి చాటే విధంగా, రాష్ట్ర జంతువు కృష్ణజింకను మస్కట్ గా ఎంపిక చేశారు. ఇప్పటికే 'క్రిష్'గా మస్కట్ పేరును ఖరారు చేశారు. శుక్రవారం నాడు సాయంత్రం 5గం.లకు ముగింపు వేడుకలు జరుగుతాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఆఖరి రోజున ఘనంగా సన్మానించి, ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నారు.

# సరికొత్త ఆవిష్కరణలకు పట్టం కడదాం..

తెలిపారు. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సంకల్పం మేడిన్ ఇండియా.. మేకిన్ ఇండియాలో మనవంతు భాగస్వామ్యం అయ్యేందుకు కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. రాజమండ్రిలోని స్వామి జ్ఞానంద ప్రాంతీయ సైన్స్ సెంటర్ కార్యకలాపాలపై సమీక్షించారు. నూతన ఆవిష్కర్తల అన్వేషణ, ప్రోత్సాహం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థకు నూతన ఆవిష్కరణలే ప్రాథమిక చోదక శక్తి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆలోచనలను గుర్తించడం, ప్రోత్సాహం అందించడం, వాటిని సాకారం చేసుకుని మార్కెట్ కి చేరేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం కీలకం. స్టార్టప్ లతో ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి, గ్రామ స్థాయిలో నూతన ఆవిష్కరణలను గుర్తించాలి. విశ్వ విద్యాలయం స్థాయి నుంచి పాఠశాల స్థాయి వరకు ఎంతో మంది సరికొత్త ఆవిష్కరణలతో తమ సామర్థ్యాన్ని చాటుకున్నారు. అలాంటి వారిని గుర్తించి బయటకు తీసుకురావాలి. సరికొత్త ఆలోచనలను గుర్తించి ప్రోత్సాహం అందించాలి. వారిని పారిశ్రామికవేత్తలతో, ఐటీ స్టార్టప్ లు, ఎన్.ఆర్.ఐ.లు, విశ్వవిద్యాలయం స్థాయి పరిశోధకులతో అనుసంధానం చేయాలి. వారి ఆవిష్కరణలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు రక్షణ కల్పించడం ముఖ్యం. అందుకోసం గుర్తింపు పొందిన ఆవిష్కరణలపై అధ్యయనం ప్రక్రియ పూర్తయిన వెంటనే భద్రత కల్పిస్తూ పేటెంట్ రైట్స్ ఇప్పించాలి. ఇప్పటి వరకు ఈ తరహా ఆవిష్కరణలు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందినా ఓ వేదికపై బహుమతులు అందించడం వద్దే ఆగిపోతున్నాయి.

#### నూతన ఆవిష్కరణలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యం

సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారిని గుర్తించి వారిని విపణికి పరిచయం చేసే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. అవసరం అయితే ఎంఎస్ఎంఈ పార్కుల్లో వీరికి ప్రాధాన్యత ఇచ్చే అంశంపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారితో చర్చిస్తాం. మన అవసరాలకు తగిన విధంగా మనమే వస్తువులు తయారు చేసుకోవాలి. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి మేడిన్ ఇండియా, మేకిన్ ఇండియా నినాదం వెనుక ఉన్న లక్ష్యం అదే. దిగుమతుల మీద ఆధారపడడం తగ్గించుకోగలిగితే అది మన ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తి అవుతుంది. 2047 నాటికి దేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దేందుకు దోహద పడుతుంది.

#### మన అవసరాలు మనమే తీర్చుకునే ఆలోచనలకు ప్రోత్సాహం

ఒక గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలు తీర్చేందుకు ఎలాంటి సాంకేతికత అవసరమో ఆ దిశగా ఆలోచనలు చేసే వారిని ప్రోత్సహిద్దాం. కనీస సౌకర్యాలు లేని కుటుంబంలో పుట్టిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అయ్యారు. ఆయన స్ఫూర్తితో సరికొత్త ఆవిష్కరణలు చేసే యువతకు రాష్ట్రంలో కొదవ లేదు. రాజమండ్రి ప్రాంతీయ సైన్స్ సెంటర్ కి వెళ్లిన సందర్భంలో అక్కడ విద్యార్థులు తమ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని తగ్గించాలన్న ఆలోచనతో రూపొందించిన కొన్ని ఆవిష్కరణలు నన్ను ఆకర్షించాయి. అలాంటి వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో అద్భుతాలు సృష్టిస్తారు. అది భౌతిక శాస్త్రం కావచ్చు, రసాయన శాస్త్రం కావచ్చు, మరేదైనా కావచ్చు మన అవసరాలకు తగిన విధంగా ఆవిష్కరణలు ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ఆవిష్కరణలకు విద్యార్హత కొలమానం కాదు. వయోబేధాలు, ప్రాంతీయ బేధాలతో సంబంధం లేదు.

ఉదాహరణకు నల్లమల అటవీ ప్రాంతానికి చెందిన శివ అనే ఓ చెంచు యువకుడు తమ ప్రాంతంలో యురేనియం తవ్వకాల కోసం జరుగుతున్న అన్వేషణను నా దృష్టికి తీసుకు వచ్చాడు. తమ ఉనికికి పొంచి ఉన్న ప్రమాదాన్ని వివరించాడు. యురేనియం బారి నుంచి తమ గ్రామాన్ని ఎలా కాపాడాలో తెలిపి సహాయం కోరాడు. ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి మనం దాన్ని ఆపగలిగాం. తీర ప్రాంతాల్లో నివశించే మత్స్యకార యువతలో వలలు, వేట సామాగ్రి తయారీలో అద్భుతమైన నైపుణ్యం ఉంటుంది. ఆ నైపుణ్యానికి సాంకేతికత జోడిస్తే వేటను సులభతరం చేసే అద్భుత ఆవిష్కరణ బయటకు వస్తుంది. అందుకు మనమంతా చేయాల్సిన ముఖ్యమైన పని సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు గుర్తించడమే. అధ్యయనం తర్వాత ఆ ఆవిష్కరణలు విపణికి చేరేందుకు సహకారం అందించాలి. పారిశ్రామికవేత్తలు, ఎన్.ఆర్.ఐ.లు, ఆలోచనలకు మరింత పదును పెట్టేందుకు విశ్వవిద్యాలయం స్థాయి ప్రొఫెసర్లతో కలిపి ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి. నూతన సంవత్సరం.. నూతన ఆవిష్కరణలతో మన రాష్ట్ర యువత మేధస్సుని వెలుగులోకి తీసుకురావాలి" అన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే గారు, మెంబర్ సెక్రటరీ శ్రీ శరవణన్ గారు, ఆప్ కాస్ట్ సీఈఓ, మెంబర్ సెక్రటరీ డాక్టర్ కె. శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# చుక్కల్లో ధరలు

పదాల కన్నా గొప్పది వాక్శక్తి, వాక్శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సం కల్పం' మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కార ణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇకట్లు వచ్చిపడుతున్నాయేమోన నిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజల జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నది. నిత్యావసర వస్తువుల ధరలను (%ూతీఱఎవం%)అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నంకానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ఇటు కేంద్రంలోకానీ, రాష్ట్రాల్లో కానీ పాలకులు ఈ ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరల (%ూతీఱఎవం%)పై ప్రధానంగా నల్లబజారు వ్యాపారులపై ఉకుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికా రంలో ఉన్నా ధరలు పెరిగినప్పుడు వాటిని నియంత్రిస్తామని చెప్పడం, అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు

పంపుతామని బెదరించడం ఒక రివాజు గా మారిపోయింది. ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. నిబంధనలు విధించారు. బ్లాక్ మార్కెటీర్లను జైళ్లకు పం పించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ రాజకీయ జోక్యం మితిమీరిపోతున్నది. తమ సిఫారసులకు, రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరిగిమాన్యా లను పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైనా నేడు పరాకాష్ఠకు చేరిందని చెప్పొచ్చు. అందుకే అప్పటి భయ భక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పాలి. బిల్లు, బెల్లు అనే తీరులో వ్యవహారిం చేవారే ఎక్కువైపోయారు. మరికొందరు అక్రమ వ్యాపార స్తులతో ఇంకొందరు రాజకీయ నాయకులు మమేకం అవు తున్నారు. కొన్ని ప్రాంతాల్లో అయితే నాయకులకుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారం

చేస్తున్నవారు కూడా ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికి ప్పుడు ప్రారంభమైంది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయం గా మారుతుంది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంత ఉందని చెప్పక తప్పదు. కొందరు బడా వ్యాపారులు మరికొందరు రాజకీయ నాయకులతో అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల ఖర్చుకు చందాలు ఇవ్వని తప్పని పరిస్థితి. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించడక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని వాచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేమనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతతంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బ ణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం పప్పుదినుసుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మరో రెండు, మూడు నెలల వరకు కొత్త పంటలు వచ్చేఅవకాశంలేదు. ఖరీఫ్లో పప్పుదిను సులతోపాటు వాణిజ్యపంటలు కూడా అధిక వర్షాలతో బాగా దెబ్బతిన్నాయి. యాసంగి పంట దిగుబడులు వస్తే తప్ప పప్పుదినుసులు అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. అందుకే మరింత పెరిగే అవకాశాలున్నాయని అధి కారులు కూడా అభిప్రాయపడుతున్నారు. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యం వాడే కారం, ఉప్పు, నూనెలవంటి ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. నియంత్రణ, పర్యవేక్షణ కమిటీలు సమీక్షలతో కాలం గడుపుతున్నాయి. పప్పుదినుసుల సాగు రకరకాల కారణాలతో తగ్గిపోతున్న మాట వాస్తవం. దీనికితోడు విడవని వర్షాలు కూడా భారీ నష్టాన్ని చేకూర్చాయి. ఇలాంటి పరిస్థితులను ముందుగా ఊహించి సొమ్ము చేసుకునేందుకు కొందరు వ్యాపారస్తు లు, దళారులు పావులు కదపడం సహజమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపు లేకపోవడం దుర దృష్టకరం. ఇక కూరగాయల సాగు పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. నగరాలకు, పట్టణాలకు, చివరకు మండల కేంద్రాలకు దగ్గరల్లో కూరగాయలు సాగవుతున్న భూము లు ప్రస్తుతం ఇండ్ల ప్లాట్లుగా మారిపోయాయి. ఒక్కతెలం గాణ రాష్ట్రంలో చూసుకున్నా లక్షలాది ఎకరాలు మరో యాభైయేళ్లకు సరిపోయే విధంగా ఇళ్ల ప్లాట్లు చేసే శారు. దీనికితోడు ప్రభుత్వం నుండి కూరగాయల సాగుకు అందించే ప్రోత్సాహకాలు కనుమరుగైపోయాయి. మార్కెట్ మాయాజాలంలో కూరగాయల సాగు రైతులు బలైపోతు న్నారు. దీంతో ఆ సాగుకు మంగళంపాడారనే చెప్పొచ్చు. ఫలితంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బీదాబిక్కే కాదు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టుకోవాలో తోచని నల్లధన స్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా, చీకుచింత ఉండకపోవచ్చు. నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదేసమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపు లేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్

# క్షిపణి ప్రయోగం సక్సెస్

### కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి




న్యూఢిల్లీ : బంగాళాఖాతం వద్ద నుంచి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి ప్రయోగం సక్సెస్ అయ్యిందని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దక్షిణ కమాండ్‌లోని బ్రహ్మోస్ యూనిట్, ట్రై-సర్వీసెస్ అండమాన్, నికోబార్ కమాండ్ అంశాలతో కూడిన కచ్చితమైన సమన్వయ ప్రయత్నం ద్వారా విజయవంతమైందని పేర్కొంది. అధునాతన మార్గదర్శకత్వం , నియంత్రణ వ్యవస్థలతో అమర్చబడిన ఈ క్షిపణి అధిక-వేగ విమాన స్థిరత్వం, టెర్మినల్ కచ్చితత్వాన్ని ప్రదర్శించిందని, దాని నిర్దేశించిన లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించిందని వివరించింది. యుద్ధభూమి సవాళ్లను ఎదుర్కోవడానికి రియల్-టైమ్ ప్రెసిషన్ స్ట్రైక్ మిషన్లను చేపట్టే సామర్థ్యాన్ని పునరుద్ఘాటించింది. ఈ సందర్భంగా దక్షిణ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ విజయవంతమైన పోరాట ప్రయోగాన్ని ప్రశంసించారు .


### మానవబాంబు అంటూ బెదిరింపు.. హైదరాబాద్ వస్తోన్న విమానం

# ఎమర్జెన్సీ ల్యాండింగ్




హైదరాబాద్ : మానవబాంబు ఉందంటూ బెదిరింపు రావడంతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. కువైట్ నుంచి హైదరాబాద్ వస్తోన్న విమానంలో ఈ భయానక ఘటన చోటుచేసుకుంది. దాంతో అధికారులు విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. సంబంధిత అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కువైట్ నుంచి వస్తోన్న ఇండిగో విమానం మంగళవారం హైదరాబాద్‌లో ల్యాండ్ కావాల్సిఉంది. అది రావడానికి ముందు హైదరాబాద్ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. విమానంలో మానవబాంబు ఉందని ఆ మెయిల్ పంపిన దుండగులు బెదిరించారు. దాంతో అప్రమత్తమైన అధికారులు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విమానాన్ని దారి మళ్లించి, ముంబయిలో అత్యవసరంగా దింపారు. తర్వాత విమానంతో సహా ప్రయాణికులను ఐసోలేషన్ ప్రాంతానికి తరలించి, ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల సంఖ్య తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

# కొనసాగుతోన్న వాయుగుండం




**అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందని, దీని ప్రభావంతో బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. వాయుగుండం ప్రభావంతో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆ సంస్థ మంగళవారం వెల్లడించింది. కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం పలు ప్రాంతాల్లో వర్షపాతాలు నమోదయ్యాయి. తిరుపతి జిల్లా మల్లంలో 53.5 మిల్లీమీటర్లు, తడలో 50.7, చిత్తమూరులో 50.2, పూలతోటలో 33.5 మిల్లీమీటర్ల చొప్పున వర్షపాతాలు నమోదయ్యాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది. సముద్రంలో రెండో నంబరు ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. చేపలవేటను నిషేధించారు.

### నేడు తూర్పు గోదావరి, ఎన్టీఆర్ జిల్లాలో

# సీఎం చంద్రబాబు పర్యటన

- నల్లజర్లలో "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ లో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవానికి హాజరు



**అమరావతి డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు తూర్పు గోదావరి జిల్లా, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బుధవారం జరగనున్న రెండు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రేపు ఉదయం గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలో జరగనున్న "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ లో పాల్గొననున్నారు. గత నెల 24వ తేదీ నుంచి 29వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" పేరుతో రైతుల ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా చేసిన ప్రచారంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలను ప్రచారం చేశారు. అలాగే సీఎం చంద్రబాబు రాసిన లేఖను ప్రతి రైతు ఇంటికి వెళ్లి ఈ ప్రచారంలో క్షేత్ర స్థాయి అధికారులు మొదలుకుని ఉన్నతాధికారులు, అన్ని స్థాయిల్లోని ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా "రైతన్నా... మీ కోసం" వర్క్ షాప్ నిర్వహించనున్నారు. నల్లజర్లలో జరగనున్న వర్క్ షాప్ కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీస్ నుంచి నల్లజర్లకు బయలుదేరతారు. 10.55 గంటలకు నల్లజర్లకు చేరుకుంటారు. స్థానికంగా ఉన్న పంటలను పరిశీలిస్తారు. అనంతరం వర్క్ షాప్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన "రైతన్నా... మీ కోసం"స్టాళ్లను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 11.50 గంటలకు ప్రజావేదిక సభలో రైతులు, రైతు కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి అయ్యి ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 01.45 గంటల నుంచి 03.15 గంటల వరకు కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొనున్నారు. సాయంత్రం 6 గంటలకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం చేరుకుని అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

## గుంజివీధి గ్రామానికి 95 మీటర్ల

# సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన.

### బలపం పంచాయతీ సర్పంచ్ రమేష్ నాయుడు



**చింతపల్లి, డిసెంబర్ 02 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**

మండలంలోని అంతరించిపోతున్న మౌలిక వసతుల సమస్యలకు చెక్ పెడుతూ బలపం పంచాయతీ పరిధిలోని గుంజివీధి గ్రామానికి 95 మీటర్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం ప్రారంభం చేశారు. పంచాయతీరాజ్ 15వ ఆర్థిక నిధులతో రూ.5 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులు గ్రామ ప్రజల్లో ఆనందం నెలకొల్పాయి. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలంలో రోడ్లు మురుగు నీటితో నిండిపోవడం, మట్టిసార్లు కూరుకుపోవడం వంటి సమస్యలు సంవత్సరాలుగా కొనసాగుతున్నాయన్నారు. సిమెంట్ రోడ్డు పనులు పూర్తి అయితే రాకపోకలు సులభతరం అవడంతో పాటు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిని ముందుంచుకొని పారదర్శకంగా నిధులు వినియోగిస్తున్నామని, మరో రెండు వీధులకు కూడా త్వరలోనే సిమెంట్ రోడ్లు ఆమోదం కోసం ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. గ్రామ పెద్దలు పాంగి రామకృష్ణ, రామారావు, నారాయణరావు తదితరులు మాట్లాడుతూ చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోడ్డు ప్రస్తుతం వాస్తవ రూపం దాల్చడం సంతోషకరం. ప్రజల సమస్యలను గుర్తించి అడుగడుగునా అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచ్ రమేష్ నాయుడుకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పనుల ప్రారంభోత్సవంలో మహిళలు, యువత, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## ఎయిడ్స్ బాధితులను ప్రేమగా చూడండి%%నివారణపై విద్యార్థుల్లో అవగాహన పెంపు.

### చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి.






**చింతపల్లి, డిసెంబర్ 02 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఎయిడ్స్ అవగాహన ర్యాలీ పట్టణాన్ని సందడి చేసింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయభారతి నేతృత్వంలో విద్యార్థులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి ఎయిడ్స్ నివారణ మన బాధ్యత%–%బాధితులకు మన ఆత్మీయత వంటి నినాదాలతో శోభాయాత్రగా ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ విజయభారతి మాట్లాడుతూ ఎయిడ్స్ బాధితులను దూరంగా పెట్టడం కాదు ప్రేమ, గౌరవంతో ఆదుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం. యువతలో అపోహలు, అజ్ఞానం తొలగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం. రక్షణ చర్యలను పాటించడం, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం ద్వారా వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు అని హెచ్చరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రత్యేక బోధన శిబిరం నిర్వహించి ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, నివారణ పద్ధతులు, సమయానికి చికిత్స పొందడం వల్ల లభించే లాభాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు కే. సంతోషి, దాసరి కేజియ, టి. ఉమా, జి. జగదీష్ బాబు పీపిటి ప్రదర్శనలతో వివరించారు. ఎర్రజెండాలతో చింతపల్లి ప్రధాన వీధుల్లో తిరిగిన విద్యార్థుల ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఆరోగ్య శాఖ అధికారులు పంపిణీ చేసిన పాంప్లెట్లను విద్యార్థులు ప్రజలకు అందించి ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించేలా సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ%–%విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, కళాశాల ప్రాంగణం అవగాహన నినాదాలతో మార్మోగింది.

## బాలికల భవిష్యత్తు భద్రపరచడమే లక్ష్యం.

### విద్య-భద్రత-నాయకత్వంపై వాసవ్య మహిళా మండలి దృష్టి.

### వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత.




**చింతపల్లి, డిసెంబర్ 02 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

బాలికల విద్యా అభివృద్ధి, భద్రత, నాయకత్వ వికాసం కోసం పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు చేరువ చేయాలనే లక్ష్యంతో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో టీచర్ ఒరియెంటేషన్ కార్యక్రమం మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారులు పనసల వీర వెంకట వరప్రసాద్, గెమ్మెలి బోడం నాయుడు కార్యక్రమానికి హాజరై మార్గనిర్దేశం చేశారు. చదువు మానేసిన బాలికలను గుర్తించి తిరిగి పాఠశాలలకు చేర్పించడం, బాల్యవివాహాల నిరోధం కోసం పాఠశాల%–%కమ్యూనిటీ సమన్వయం, మెగా తల్లిదండ్రుల సమావేశాల నిర్వహణ, పీర్ లీడర్‌షిప్ ద్వారా బాలికల నాయకత్వాభివృద్ధి వంటి ముఖ్య అంశాలపై విస్తృత చర్చ సాగింది. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత మాట్లాడుతూ బాలికల సమగ్ర అభివృద్ధి కోసం పాఠశాల స్థాయిలో అవగాహన, బాధ్యత, సమన్వయం మరింత బలోపేతం కావాలి. ఉపాధ్యాయులే ఈ మార్పు యాత్రలో అసలు బలం అని ఆమె వివరించారు. ఉపాధ్యాయులు బాలికల భద్రత, విద్యా ప్రమాణాల మెరుగుదల, నాయకత్వ వికాసం, పాఠశాలలో సురక్షిత వాతావరణం వంటి అంశాలపై తమ అభిప్రాయాలు పంచుకున్నారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ఎస్.ఎన్. రాజు, జె. లక్ష్మణ కుమార్, చెట్టి నాయుడు, ఉపాధ్యాయులు, వాసవ్య మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు. వాసవ్య టీమ్ అతిథులకు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గ్రామాభివృద్ధికి పన్ను చెల్లింపులే పునాది...

### బకాయిలు వెంటనే తీర్చాలని తీర్మానం.

### చింతపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ.

**చింతపల్లి, డిసెంబర్ 02 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను బకాయిలు వెంటనే చెల్లించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి ముక్కలి వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఇంటి పన్ను వసూళ్ల శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పంచాయతీ పరిధిలో మొత్తం 3,600 గృహాలు ఉన్నప్పటికీ పన్ను బకాయిలు భారీగా పేరుకుపోయాయని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించకపోవడం అభివృద్ధి పనుల అడ్డంకిగా మారుతోందని కార్యదర్శి పేర్కొన్నారు. పన్ను వసూళ్లు పెరిగితేనే రోడ్ల మరమ్మతులు, స్ట్రీట్లైట్ మెరుగుదల, చెత్త సేకరణ, మౌలిక సౌకర్యాల విస్తరణకు వేగం చేకూరుతుందని వివరించారు. ఇంటిపన్ను చెల్లింపులను సులభతరం చేసేందుకు పంచాయతీ ఆన్‌లైన్ సిస్టమ్‌ను బలోపేతం చేసిందని, పన్నులు చెల్లించిన వెంటనే రసీదులు, రికార్డులు, హౌస్ నెంబరు వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. పన్ను చెల్లింపులో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను ఏర్పరచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రతపై మాట్లాడుతూ చెత్తను యాదృచ్ఛికంగా వేయకుండా ప్రతి ఇంటి వద్ద చెత్త నిల్వ విధానం అమలు చేయాలని, తడి మరియు పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేయడం తప్పనిసరిగా పాటించాలని, చెత్త వాహనం వచ్చినప్పుడు కార్మికులకు అందజేయాలని సూచించారు. చెత్త వేరు చేయకపోవడం వల్ల కాలుష్యం పెరగడంతో పాటు సేకరణలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచడం ప్రతి గృహ యజమాని సహకారంపైనే ఆధారపడి ఉందన్నారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పన్ను బకాయిలను క్లియర్ చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అంబేద్కర్, కంప్యూటర్ ఆపరేటర్ తుచ్చ శివ, సిబ్బంది మంజేటి శ్రీను, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు ఉపాధి మార్గం...

# నైపుణ్య శిక్షణతో కొత్త ఆశలు.

### ఎన్ఎస్‌డీసీ%-%సీఎంఎస్ లేబరేటరీస్ సంయుక్తంగా శిక్షణా కార్యక్రమం ప్రారంభం.

### 234 సిఆర్పిఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్ కుమార్ యాదవ్.



**చింతపల్లి, డిసెంబర్ 02 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**

మన్య ప్రాంత గిరిజన యువతకు ఉపాధి అవకాశాల దిశగా పెద్ద అడుగుగా నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్%–%సీఎంఎస్ లేబరేటరీస్ సంయుక్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది. చింతపల్లి, జి.కే వీధి, రేళ్లగడ్డ, పెదవలస, గుర్తేడు ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుద్యోగ యువతను ఉద్యోగావకాశాలతో కలిపే దిశగా ఈ కార్యక్రమం నిలవనుంది. 234 సీఆర్పీఎఫ్ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మనోజ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవి ప్రాంతాల్లో నివసించే గిరిజన యువత ప్రతిభను వెలికితీసి, వారికి తగిన నైపుణ్యాలు నేర్పి ఉద్యోగాలకు దారితీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. అల్లూరి జిల్లా పరిధిలోని గ్రామాలకు చెందిన 40 మంది యువతీ%–%యువకులను ఎంపిక చేసి, వారికి ప్రారంభ అవగాహన కల్పించి విశాఖపట్నంలోని సీఎంఎస్ లేబరేటరీస్‌కు శిక్షణ కోసం పంపిస్తున్నాం అని తెలిపారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద శిక్షణ, నివాసం, ప్రయాణం, అధ్యయన సామగ్రి వంటి మొత్తం ఖర్చును సీఆర్పీఎఫ్ భరిస్తుందని ఆయన వివరించారు. నైపుణ్యాభివృద్ధి పొందిన యువత భవిష్యత్తులో పరిశ్రమలు, ప్రయివేటు కంపెనీలు, ప్రయోగశాలా విభాగాల్లో ఉపాధి పొందే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణతో గిరిజన యువతకు కొత్త అవకాశాలు తెరుచుకుని, స్వయం నిలబడి గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములవుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఆర్పీఎఫ్ ఎస్.శ్రీనివాస్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి జగదీష్, విశాఖపట్నం డైరెక్టర్%–%సీఎంఎస్ లేబరేటరీస్ ఎల్ఎస్ రావు, సీఆర్పీఎఫ్ లియప్పన్, సీఐఎం వినోద్‌బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు లయన్స్ క్లబ్ జెమ్స్ చేయూత




**కాకినాడ, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ జెమ్స్ కాకినాడ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్బు వ్యవస్థాపకులు ఎల్. కృష్ణమూర్తి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన సంపాదనపరుడు ప్రాణాంతక వ్యాధికి గురైతే దాని ప్రభావం మొత్తం కుటుంబం పై పడుతుందన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలపై దాని ప్రభావం ఎక్కువగా పడి బాధితులుగా మిగులుతున్నారని అన్నారు. వారిని ఆదుకోవాలనే దృక్పథంతో తమ క్లబ్ తరపున నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని అన్నారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఐటీ రంగంలో కూడా ఇటీవల హెచ్ఐవి కేసులు పెరుగుతున్నట్లుగా దినపత్రికలలో ప్రచురిత కావడం బాధాకరమన్నారు. ముఖ్యంగా యువకులు నైతిక విలువలతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసింహమూర్తి, జోన్ చైర్మన్ మణిబాబు, క్లబ్ సభ్యులు చెన్నా మాధవరావు, ఏఎంఎస్ఎన్ మూర్తి ,విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పాశ్రమంలో వేడుకగా ఇరుముడి పూజ

### -దీక్ష పూర్తి చేసుకుని కొండకు బయలదేరిన స్వాములు



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని శిల్పాశ్రమంలో దేవిక రాణి వడయార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమాన్ని మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41 రోజులపాటు శిల్పాశ్రమంలో దీక్ష తీసుకున్న అయ్యప్ప స్వాములకు గురుస్వామి శ్రీనివాస్ వడయార్ దీక్షా నియమాలు, ఇరుముడి ప్రాధాన్యతను తెలియజేశారు. అనంతరం కేరళ సంప్రదాయానికి అనుగుణంగా అయ్యప్ప మాలదారులకు మంత్రోచ్ఛారణ నడుమ ఇరుముడి పూజను పూర్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాలధారులు మాట్లాడుతూ శిల్పాశ్రమంలో 41 రోజులు పాటు ఎంతో నియమ, నిష్టలతో గురుస్వామి శ్రీనివాస్ వడయార్ పర్యవేక్షణలో దీక్షను పూర్తిచేయటం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. అయ్యప్ప దయతో దీక్ష పూర్తి చేసుకుని మణికంఠుడి దర్శనభాగ్యం నిమిత్తం కొండకు వెళ్తుండటం చాలా ఆనందంగా ఉందని వివరించారు. శిల్పాశ్రమ నిర్వాహకురాలు దేవికారాణి వడయార్ మాట్లాడుతూ స్వాములు ఎంతో భక్తిశ్రద్ధలతో దీక్ష పూర్తి చేసుకున్నారని తెలిపారు. శబరిమల యాత్రను కూడా విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. దీక్ష అనంతరం స్వాములకు, కుటుంబ సభ్యులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతనను అలవర్చుకోవాలి

### -ముస్లిం సోదరుల ధార్మిక సభకు రూ 10 వేలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని, దైవభక్తిని కలిగిన వారి జీవితం సార్ధకమవుతుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీ సభ్యులు ఆంధ్ర రాష్ట్ర ముస్లిం ధార్మిక సభను తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ముస్లిం సోదరులు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి వారి సహకారాన్ని కోరారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి వెంటనే వారి తనయుడు, జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్ చేతులమీదుగా ముస్లిం సోదరులకు రూ.10 వేలుఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ బాజీ, పెద్ద మసీదు ఉపాధ్యక్షులు షేక్ షంషుద్దీన్, కాజా, మౌలానా, మునీర్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న జయరాజు



**మొగల్తూరు, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారిని మంగళవారం నరసాపురం మున్సిపల్ చైర్మన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామిని దర్శించుకున్న హనుమాన్ మాలధారులు



**మొగల్తూరు, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

మండల పరిధిలోని ముత్యాలపల్లి వంతెన దగ్గర వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామిని మంగళవారం నరసాపురం మండలం పసలదీవి గ్రామానికి చెందిన హనుమాన్ స్వామి (మాలధారులు) వీరా హరహర ప్రసాద్ (గురుస్వామి), పోలిశెట్టి శుక్లాచార్యులు స్వామి, పులపర్తి ఏడుకొండలస్వామి, రంగిశెట్టి సాయి మణికంఠ స్వామి, పులపర్తి లక్ష్మీనారాయణ స్వామి, కొండేటి రామాంజనేయులు స్వామి, మొగల్తూరు మండలం శేరేపాలెం నీకి చెందిన ఆదూరి రామాంజనేయులు స్వామి, ఆలయ నిర్వహకుడు నిప్పలేటి శ్రీనివాస్ స్వామి, భక్తులు ఆలయంలో ప్రదక్షిణాలు, ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వహకుడు నిప్పలేటి శ్రీనివాసు స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్నవితరణ జరిగింది. సుమారుగా 500 భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని సేకరించినట్లు ఆలయ నిర్వహకుడు శ్రీనివాస్ స్వామి తెలిపారు.

## ఎయిడ్స్ బాధితులకు అండగా నిలవాలి

### కలెక్టర్ మహేష్ కుమార్




**అమలాపురం, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

ఎయిడ్స్, హెచ్ఐవి బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ నివారణకు అవగాహనకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు అవసరమైన చర్యలు చేపడుతున్నాయని దీనికి అందరూ తోడ్పాటు అందించాలన్నారు. బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడటం పోషకాహారం తీసుకోవడం ద్వారా సాధారణ వ్యక్తులుగా జీవించ వచ్చునన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బాధితులకు ఓ ఎన్ జి సి వారి సహకారంతో సమాకూర్చిన పౌష్టికాహారం కిట్లను అందజేశారు. అనంతరం జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు కృషి చేసిన వారికి పురస్కారాలు అందజేశారు. జిల్లా పిపిఎం కోఆర్డినేటర్ శ్రీమతి ఎన్. వనిత, మండపేట సీనియర్ టి బి ట్రీట్మెంట్ సూపర్వైజర్ కె.ఎస్.వి. రమణ లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందుకున్నారు.

### భూ కుంభకోణం కేసులో హసీనాకు

# ఐదేళ్ల జైలు శిక్ష

**ఢాకా:** భూ కుంభకోణం కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఐదేళ్ల శిక్ష విధిస్తూ ఇక్కడి న్యాయస్థానం సోమవారం తీర్పునిచ్చింది. ఇదే కేసులో.. ఆమె సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు.. రెహానా కుమార్తె, బ్రిటన్ మంత్రి తులిప్ సిద్దిఖీకి రెండేళ్లు శిక్ష విధించింది. వీరితోపాటు ఈ కేసులో మరో 14 మందికి ఐదేళ్ల చొప్పున శిక్ష విధిస్తూ.. న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఈ 17 మంది రూ.లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని, లేనిపక్షంలో అదనంగా మరో ఆరునెలలు జైలు శిక్ష అనుభవించాలని పేర్కొంది. అవినీతి నిరోధక కమిషన్(ఏసీసీ) హసీనాపై నమోదుచేసిన కేసుల్లో న్యాయస్థానం ఇప్పటివరకు నాలుగు తీర్పులు ఇచ్చింది. 'పూర్వంచల్ న్యూ టౌన్' అనే ప్రాజెక్ట్ కింద ప్లాట్‌లను కేటాయించడంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల కారణంగా ఏసీసీ హసీనాపై ఆరు కేసులు నమోదు చేసింది.

## జంబోరి శిబిరంలో గురుకులం విద్యార్థుల ప్రతిభ

### -ఎమ్మెల్యే చేతుల మీదుగా ధ్రువపత్రాల పంపిణీ



**తాడేపల్లిగూడెం, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**
ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో నవంబర్ 23 నుంచి 29 వరకు నిర్వహించిన జాతీయస్థాయి జంబోరి శిబిరంలో పేదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ జంబోరి శిబిరానికి స్కౌట్ తరపున గురుకుల పాఠశాల నుంచి హాజరైన మొత్తం 56 మంది విద్యార్థులు 10 పోటీల్లో పాల్గొని 9 పోటీల్లో మంచి గ్రేడ్లు సాధించారు. బ్యాండ్ ప్రదర్శన చేసిన విద్యార్థులు ఏ గ్రేడ్ పొందారు. విద్యార్థులు శిబిరానికి వెళ్లిన దగ్గరి నుంచి వారు క్షేమంగా తిరిగి పాఠశాలకు వచ్చే వరకు క్యాంపు ఆఫీస్ వారు పర్యవేక్షిస్తూనే ఉన్నారు. విద్యార్థుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రూ 10 వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈ జంభోౕరి శిబిరానికి అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 20 వేల మంది విద్యార్థులు హాజరవగా, మన రాష్ట్రం నుంచి 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ భీమడోలు రాజారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతులమీదుగా విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశారు.

## మండలం సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వైసీపీ నాయకులు



**ఎటపాక, డిసెంబర్ 2, (తెలుగురాష్ట్రం విలేఖరి) :**
ఎంపీడీఓ భాధ్యతలు స్వీకరించిన విజయ్ దత్, తహసీల్దార్ శ్రీనివాస్ లను మండల వైసీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో పలు సమస్యలను తహసీల్దార్ మరియు ఎంపీడీఓకి వైస్సార్సీపీ నాయకులు వివరించారు. మండలంలో ఉన్న ప్రజాసమస్యల పట్ల అంకితభావంతో పని చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని అధికారులు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు(బుజ్జి), మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, పిచుకలపాడు సర్పంచ్ బాధావత్ రాంబాబు, వైస్సార్సీపీ మండల నాయకులు దాసరి నరేష్, ముత్తిబోయిన రాము, గుండి రాము, కురినాల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 54,11,472 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేత



**జగ్గయ్యపేట, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):**
పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జగ్గయ్యపేట నియోజకవర్గం లో 87 మందికి గాను రూ. 54,11,472 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు వైద్య సేవలకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. తాజాగా నియోజకవర్గంలో 108 మందికి రూ.56,06000 చెక్కులను అందజేశామన్నారు. నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయటం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది పిల్లలు చదువుకుంటుంటే అంతమందికి ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని అమలు చేస్తున్నామన్నారు. దీపం 2 పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన ఎన్టీఆర్ భరోస పింఛన్లు రూ .4000, రూ.6000, రూ.10,000, రూ.15,000 చొప్పున సంవత్సరానికి రూ.3 వేల కోట్ల రూపాయలు అందజేస్తున్నామన్నారు. పి-4 తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జనవాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎమ్మెల్యే నాయకర్

**మొగల్తూరు, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రజావాణిలో పాల్గొని రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ సమస్యలను ఫిర్యాదుల రూపంలో స్వీకరించారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత ఉన్నత అధికారులను ఆదేశించారు.



# వైసిపి పార్టీకి బిగ్ షాక్

## ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరిక

**రాజవొమ్మంగి, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
రంపచోడవరం నియోజక వర్గంలో వైసీపీ నుండి పలువురు ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని చెరుకుంపాలెంలో పార్టీ నియోజకవర్గం పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎపిఐఐసి డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో మంగళవారం పార్టీలో చేరిన వారి విషయమై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన, రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సంస్కరణలు చాలా ఉపయోగ కరంగా ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమాల్లో కూటమి సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న విధానానికి ఆకర్షితులై పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి ఇప్పటికే పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. రాజవొమ్మంగి మండలం నుండి తెదేపా తీర్థం పుచ్చుకున్న వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెరుకుంపాలెం పంచాయతీలో వైఎస్సార్ సీపీ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు నచ్చి సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీకండువాలు కప్పుకున్నారు. తెదేపా తీర్థం స్వీకరించిన వారిలో సీనియర్ వైఎస్సార్ సీపీ నాయకులు మడకం కమలాదేవి, కొప్పిశెట్టి వీరబాబు, యల్లపు వెంకన్న, చింతలపూడి సత్యవతి, బర్నికల శ్రీను,



పూసం సత్తిబాబు, పొడుగు లక్ష్మీ, కొడవలి రాజు, పొత్తూరి గణపతి, మిరియాల మల్లేశ్వరరావు, మిరియాల సత్తిబాబు, కుంజం బాలరాజు, కుంజం నాగేష్, బర్నికల అప్పన్న తదితర 100 కుటుంబాలు పార్టీలో జాయిన్ అవగా ఆమె ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, ఎ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు, సీనియర్ నాయకులు గణజాల తాతారావ్, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, ఎంపిటిసి నల్లా సత్తిబాబు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, పార్టీ నాయకులు జెట్టి మధు, సూరిశెట్టి సురేష్, తమదాల సత్యనారాయణ, ఎ ఎం సి డైరెక్టర్ గట్టి మాణిక్యం, తెలుగు యువత నాయకులు బారంగి అనుదీప్, కంటపురెడ్డి వీరబాబు, చలుమర్తి బన్ను, చెక్కా లోవరాజు, విసంశెట్టి సత్తిబాబు, వానపల్లి చిట్టిబాబు, తేజ, రెడ్డి రమణ, గొర్లె సీతాంబరం, ముర్ల వీరబాబు, ఎలిసెట్టి భద్రం, కోటంశెట్టి సత్తిబాబు, ముప్పన మోహన్, పల్లాల బాలురెడ్డి, పీరు వీరభద్రరావు, చలుమర్తి దుర్గాప్రసాద్, పడాల కాటమస్వామి, షేక్ బాజీ, వరదా సత్తిబాబు, కుంజం అబ్బాయిదొర, నందా రాంబాబు , బొడ్డు దుర్గాప్రసాద్, బొడ్డు వెంకన్న, మీనవల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ కార్పొరేషన్ ఆదాయం పెంపుపై దృష్టి

### -కలెక్టర్ శాన్మోహన్



**కాకినాడ, డిసెంబర్ 2(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):**
కాకినాడ నగరపాలక సంస్థ ఆదాయాన్ని గణనీయంగా పెంచేందుకు త్వరలోనే కఠినమైన చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ %ు% కాకినాడ నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి శాన్మోహన్ సగిలి వెల్లడించారు. మంగళవారం శారదమ్మ గుడి సమీపంలోని మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణతో కలిసి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ, హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ వంటి విభాగాల ఆదాయంపై వివరణాత్మక వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాష్ట్రంలోని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లతో పోలిస్తే కాకినాడలో ఆదాయం తక్కువగా ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. ప్రత్యేకంగా కుళాయిల పన్ను బకాయిలు భారీగా పెరిగిన నేపథ్యంలో వెంటనే వసూళ్లపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. కాకినాడ నగరంలో అనాథరైజ్డ్ గా ఉన్న కుళాయిలు అధికంగా ఉన్నాయని వాటిని ఈనెల 10వ తేదీలోగా రెగ్యులరైజ్ చేసుకుని పన్నులను చెల్లించాలని, వారికి ఈ నెల 10వ తేదీ వరకు కుళాయిల పన్ను చెల్లించేందుకు గడువు ఇవ్వగా, 11వ తేదీ నుండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే త్రాగునీటి కుళాయిలను తొలగించడానికీ వెనుకాడవద్దని స్పష్టం చేశారు. అదనంగా ట్రేడ్ లైసెన్స్ రుసుముల్లో స్వల్ప పెంపు ప్రతిపాదన అమలుకు దిశానిర్దేశం చేశారు.ఇక పార్కులు, ఉద్యానవనాల, ఎన్టీఆర్ బీచ్ అభివృద్ధి కోసం పలు సంస్థలు సమర్పించిన ఆధునిక సదుపాయాల ప్రణాళికలు కూడా సమావేశంలో చర్చించబడ్డాయి. . పార్కుల్లో ఫుడ్ కోర్టులు, ఎగ్జిబిషన్ ప్రాంగణాలు, నెట్ క్రికెట్, గో-కార్ట్ ట్రాక్‌లు, ఎమ్యూజ్‌మెంట్ రైడ్లు వంటి సౌకర్యాలను ఏర్పాటుచేయడం ద్వారా ప్రజలకు వినోదం %-% కార్పొరేషన్‌కు ఆదాయం రెండూ పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి నెలలో సంక్రాంతి ఉత్సవాలు భాగంగా కాకినాడ అన్నాకరంలో బోట్ల పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకుల ప్రతిపాదనను ఆయన పరిశీలించారు. అలాగే ఎన్టీఆర్ బీచ్ లో ఇప్పటికే నిర్వహిస్తున్న గోకర్టింగ్ సంస్థ ప్రతినిధి ఆనంద్ కూడా ఈ సమావేశంలో పాల్గొని నగరంలో పార్కుల అభివృద్ధికి రూపొందించిన ప్రణాళికను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ టెండర్ విధానం ద్వారా పార్కుల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు ముందుకు వచ్చే వారికే పార్కులు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం జరుగుతుందని, ప్రజలకు పార్కుల్లో యధావిధిగా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించే దిశగా ఈ పార్కులను నిర్వహణ బాధ్యతను బయట వ్యక్తులకు అప్పగించడం జరుగుతుంది తప్ప పార్కులను ప్రైవేటుకరణం చేయడం లేదని కలెక్టర్ శాన్మోహన్ సగిలి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ఈ పి. వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి కృష్ణారావు, అకౌంటెంట్ రామశాస్త్రి, టిపిఆర్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## వరుసగా రెండో రోజూ నష్టాల్లో

# స్టాక్ మార్కెట్ సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. గరిష్ఠ స్థాయుల వద్ద మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడంతో వరుసగా రెండోరోజూ నష్టాలు తప్పలేదు. రూపాయి విలువ బలహీనపడడం, విదేశీ మదుపర్ల అమ్మకాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ఇంట్రాడేలో డాలరుతో రూపాయి మారకం విలువ 90 డాలర్ల వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకింది. రేపటి నుంచి ప్రారంభమయ్యే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మానిటరీ పాలసీ కమిటీ భేటీపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉందని అనలిస్టులు భావిస్తున్నారు. డిసెంబర్ 5న ఆర్‌బీఐ తన నిర్ణయాన్ని వెలువరిస్తుంది.

## నియమ నిబంధనలు పాటించండి.. సురక్షితంగా జీవించండి..

### -ఎస్సై సంతోష్ కుమార్




**వి.ఆర్. పురం, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేకరి):**
అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని వాహనదారులు నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు నడపడం అసలు సహించబోమని ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక 7 తనిఖీలు నిర్వహించి యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సంతోష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి చట్టబద్ధమైన డ్రైవింగ్ లైసెన్స్, వాహనదారునికి సంబంధించిన 7రకాల రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ కరపత్రాలు, కాలుష్య ధృవీకరణ పత్రం, హెల్మెట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలియజేశారు. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు ఒకే కుటుంబాన్ని దెబ్బతీసే స్థాయిలో తీవ్ర విషాదాలకు కారణమవుతున్నాయని గుర్తు చేశారు. ప్రాణాలను పణంగా పెట్టే బదులు నియమాలను పాటించి, సురక్షితంగా జీవించండి అని ఆయన యువతను కోరారు. ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ ను నిర్మూలించాలని ర్యాలీ




**మొగల్తూరు, డిసెంబర్ 2(తెలుగురాష్ట్రం విలేకరి):**
మొగల్తూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు యు. గీత షారోన్ పుష్ప ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక వివేక ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు స్కూల్ నుండి పాత కాలువ సెంటర్ మీదుగా స్కూల్ వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు లయన్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ యు. రాంబాబు, ఏఎన్ఎంలు, పి.హెచ్.సి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## షేరిన్ అల్లూరి ట్రైబుల్ హెల్త్ కౌన్సిల్ సొసైటి సేవలు వినియోగించుకోండి

**వి.ఆర్. పురం, డిసెంబర్2 (తెలుగురాష్ట్రం విలేఖరి):**
స్థానిక ఎంపిడివో కార్యలయంలో షేరిన్ అల్లూరిట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ఎంపిడివో ఇమ్మాన్యేల్ మర్యాద పూర్వంగా కలిసి ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు మరిరియ, టైపాయిడ్ బారిన పడుతున్నారు. వాటి నివారణ కొరకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రజలకు టైపాయిడ్ గురించి గ్రామంలో అవగాహన కలిగిస్తూ టైపాయిడ్ విషజ్వరాలు గ్రామలలో - విజృంభించుకుండ ఉండెందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలకు సెరీన్ సేవ సంస్థ సిబ్బంది. అవగాహన కల్గించాలని ఎంపిడివో ఇమ్మానేయులు సూచించారు. ఎంపిడివో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటి



వారు గిరిజనులకు ఆరోగ్యం పట్ల సేవలు అందించేందుకు ముందుగు వచ్చినందుకు ఆయన అభినందించారు. ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ప్రజలు వీరికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. వి.ఆర్.పురం వైద్య అధికారులు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య అధికారులు ఆదేశాల మేరకు ఈ సంస్థలో తమ వైద్య సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్. పురం సూపర్వైజర్ రమేష్ బాబు, మండల కోఆర్డినేటర్ బొర్రా రామారావు, ఎఫ్ఓలు రేవు దుర్గాప్రసాద్, భూమిక, సుమన్, నాలుగు మండలాల కో ఆర్డినేటర్లు , స్టాఫ్ నర్సలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

## ప్రభుత్వ కార్యాలయంలో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి -బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు



**జీలుగుమిల్లి, డిసెంబర్ 2 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, చౌక దుకాణాల్లో, విద్యాసంస్థలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గుడ్ల రాంబాబు కోరారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని తాటి యాకులగూడెం చౌక దుకాణం వద్ద ఆత్మ నిర్భర భారత్ లో భాగంగా స్వదేశీ వస్తువులనే వినియోగిస్తాననే నా ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో ప్రధాన నరేంద్ర మోడీ కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు ఉంటున్నప్పటికీ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకోసం ఆయా కార్యాలయాల అధికారులు ప్రధాని మోడీ ఫోటో కూడా ఉండేలా కృషి చేయాలని అన్నారు. ఒకవేళ ప్రధాని మోడీ ఫోటో కావాలంటే తమను సంప్రదిస్తే ఫోటో అందిస్తామని తెలిపారు. దేశ సంస్కరణలకు పునాదులు వేస్తూ, అభివృద్ధిలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలబడుతున్న ప్రధాని మోడీ ఫోటోను ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్, అపార్టీ మండల మాజీ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి



**కాకినాడ, డిసెంబర్ 2(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** దివ్యాంగులు సామాజికంగా ఆర్థికంగా అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ అన్నారు. మంగళవారం కాకినాడ పి ఆర్ కాలేజీ లో రాష్ట్ర సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ సి డబ్ల్యూ ఎస్ ఐ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు . దివ్యాంగులు అందరితో సమానంగా అన్ని క్రీడల్లో రాణించాలని అన్నారు. .దివ్యాంగ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు.బిజెపి పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న ,జిల్లా సహిత విద్య జిల్లా కోఆర్డినేటర్ గిరిప్రసాద్ మాట్లాడారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని,వారికి కావాల్సిన శిక్షణ కూడా ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం జాతియస్థాయి క్రీడ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. దివ్యాంగులు ప్రతిరోజు ఆటలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక సామర్థ్యం ఆత్మ స్థైర్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఎంఇఓ1 కాకినాడ అర్బన్ టి సుబ్బారావు, ఎంఇఓ2 కాకినాడ అర్బన్ సిహెచ్ రవి, కోరమాండల్ సిఎస్ఆర్ ఏజీఎం వంశీకృష్ణ, గిరి ప్రసాద్, దుర్గా ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ వంకాయల రాజకుమార్ స్వాతి, పాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ విమాన ప్రయాణ ఖర్చులపై మంత్రి నారా లోకేశ్ స్పందన

**మాజీ సీఎం జగన్‌పై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విమర్శలు**

**విమాన ప్రయాణాల కోసం రూ.222 కోట్లు ఖర్చు చేశారని ఆరోపణ**

**ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే జగన్ విలాసాలకు పోయారన్న లోకేశ్**

**ఏపీకి విజన్ బదులు వెకేషన్ ఇచ్చారంటూ ఎద్దేవా**



మాజీ ముఖ్యమంత్రి జగన్ పాలనపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్ తన విమాన ప్రయాణాల కోసం ఏకంగా రూ.222 కోట్లు ఖర్చు చేశారంటూ ఓ జాతీయ మీడియా సంస్థలో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ప్రజలు ఉద్యోగాలు, కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అప్పటి సీఎం జగన్ మాత్రం ప్రజాధనాన్ని దుబారా చేశారని ఆరోపించారు. రూ.500 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకోవడంతో పాటు, రూ.222 కోట్లతో విమానాల్లో తిరిగారని విమర్శించారు. "ఇన్నాళ్లకు అసలు నిజాలు బయటకు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు ఓ దార్శనికత (విజన్) అవసరమైతే, జగన్ మాత్రం రాష్ట్రాన్ని విహారయాత్ర (వెకేషన్)లా భావించారు" అంటూ లోకేశ్ తనదైన శైలిలో ఎద్దేవా చేశారు.

# అభివృద్ధి కార్యక్రమాల కోసం

# జిల్లా కలెక్టరేట్‌తో ఎమ్మెల్యే సమావేశం

**రంపచోడవరం, డిసెంబర్ 2(తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ఏజెన్సీలో వివిధ రకలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, రంపచోడవరం ఎమ్మెల్యే, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ఇరువురు కలిసి చర్చించారు. పందిరి మామిడి నుండి చవిటి దిబ్బలు రోడ్డు, పీఎం కోట రోడ్డు,ఏఎం కోట రోడ్డు, అదే విధంగా ఎత్తిపోతల పథకం ద్వారా గిరిజన రైతులకు సాగునీరుపై చర్యలు చేపట్టాలని, శతాబ్ద కాలాల నుండి కొండపోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేయాలని, రంపచోడవరం కేంద్రంలో మెయిన్ రోడ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, నూతనముగా అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకు వచ్చారు. అందుకు జిల్లా కలెక్టర్ స్పందించి రోడ్లు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా గిరిజన రైతులకు సాగునీరు అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అడవి హక్కుల చట్టం ద్వారా శతాబ్ద కాలాల నుండి కొండ పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులకు వారి అర్హతను బట్టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. కొత్తగా మంజూరైన అంగన్వాడి భవనాలు ఒక డేట్ ఫిక్స్ చేసి శాసనసభ్యులతో శంకుస్థాపన చేయాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. రంపచోడవరం కేంద్రంలో డ్రైనేజీ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతూరు డివిజన్లోని పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన గిరిజనులకు గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి తదితర మండలాల్లో ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ల్యాండ్ టు ల్యాండ్ గిరిజనలకు ఏర్పాటు చేసే విధంగా సుమారు 4000 ఎకరాలు భూమి కావలసి ఉందని అందుకు భూమిని గుర్తించడం జరుగుతుందని అదే విధంగా చింతూరు డివిజన్ నుండి సుమారు 40 వేల మంది ముంపు బాధితులు ఈ ప్రాంతానికి రావడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని టూరిజాన్ని అభివృద్ధి చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. త్వరలో జిల్లా కేంద్రం అయిన అనంతరం అధికారులకు సిబ్బందికి నివాస గృహాలు ఏర్పాటుకు సంబంధించిన నివేదికలు తయారు చేసి సమర్పించాలని గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావుకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాంతంలోని గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కి శాసనసభ్యులు తెలిపారు.



# పార్టీ బలోపేతమే లక్ష్యం..

## టీడీపీ ఎంపీపీలకు శిక్షణ పూర్తి

**మంగళగిరిలో టీడీపీ ఎంపీపీల రెండ్రోజుల శిక్షణ విజయవంతం**

**సూపర్ సిక్స్, సోషల్ మీడియా వినియోగంపై నేతలకు అవగాహన**

**సోమిరెడ్డి, కూన రవికుమార్ తదితర సీనియర్ నేతల శిక్షణ**

**వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడంపై ప్రత్యేక సెషన్**



**అమరావతి, డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఎంపీపీల శిక్షణా తరగతులు మంగళవారం విజయవంతంగా ముగిశాయి. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరిగింది. శిక్షణలో భాగంగా రెండో రోజు పలు కీలక అంశాలపై పార్టీ సీనియర్ నేతలు ఎంపీపీలకు దిశానిర్దేశం చేశారు. టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'సూపర్ సిక్స్' పథకాల అమలు, కార్యకర్తలకు పార్టీ అందిస్తున్న బీమా, సాధికారత, సోషల్ మీడియా, టెక్నాలజీ, 'మై టీడీపీ' యాప్ వినియోగం వంటి అంశాలపై ఎమ్మెల్యేలు కూన రవికుమార్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తదితరులు అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్‌లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలను ఎలా తిప్పికొట్టాలనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు వివరించారు. ఈ శిక్షణా తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, పలువురు సీనియర్ నేతలు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ.. క్యాడర్ నుంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి విశ్వసనీయతను పొందాలని సూచించారు. కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సాహంతో పనిచేసి, పార్టీ సుదీర్ఘకాలం అధికారంలో ఉండేలా చూడటమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.



## పొలమూరి ధర్మపాల్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం డిసెంబర్ 02 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** అమలాపురం నియోజకవర్గం, రూరల్ మండలం, సాకుర్రు గ్రామం లో చేతి లెగ్గమెంట్ గాయం అయిన కారణంగా వైజాగ్ కిమ్స్ హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకుని సాకుర్రు గ్రామం వారి స్వగృహం లో విశ్రాంతి తీసుకుంటున్న తెలుగుదేశం పార్టీ ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ ని పరామర్శించిన, అమలాపురం ఎమ్మెల్యే గౌ.శ్రీ. అయితాబత్తుల ఆనందరావు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు... ఈ కార్యక్రమం లో అమ్ముడా చైర్మెన్ శ్రీ అల్లాడి స్వామి నాయుడు, డి.సి.యమ్.ఎస్. చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఏ.యమ్.సి. ఛైర్పర్సన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జి. టీడీపీ రూరల్ అధ్యక్షులు చోల్లంగి సాయిబాబు. జిల్లా టీడీపీ మహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి, నల్లా చిట్టిబాబు, యూనిట్ ఇంచార్జ్ లు నడింపల్లి ఉదయబాబు, ముత్తాబత్తుల వెంకటరమణ, బూటాషింగ్, బుల్లియ్య, కర్నీడి రమేష్, బొంతు సత్యనారాయణ, పాస్టర్ యాకోబ్ తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తరప్రదేశ్‌లో అర్ధరాత్రి భారీ ఎన్‌కౌంటర్.. గ్యాంగ్‌స్టర్ హతం

**షామ్లి జిల్లా, కంధ్లా ప్రాంతంలోని దట్టమైన అడవుల్లో ఎన్‌కౌంటర్**

**నిందితుడిపై రూ.1.25 లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు వెల్లడి**

**ఎదురు కాల్పుల్లో ఒక కానిస్టేబుల్‌కు గాయాలు**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షామ్లి జిల్లాలోని కంధ్లా ప్రాంతపు దట్టమైన అడవుల్లో అర్ధరాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో బవేరియా గ్యాంగ్ లీడర్ మిథున్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అతనిపై రూ.1.25 లక్షల రివార్డు ఉందని, ఇతనిపై 20 కేసుల్లో అభియోగాలు ఉన్నాయని వెల్లడించారు. ఝింఝూనా ప్రాంతంలో బవేరియా గ్యాంగ్ నేరపూరిత చర్యలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తోందని సోమవారం పోలీసులకు సమాచారం అందింది. సమాచారం ఆధారంగా పోలీసులు, ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఆ గ్యాంగ్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నాయి. అరెస్టు నుంచి తప్పించుకోవడానికి ముఠా సభ్యులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారని, దీంతో పోలీసులు ఎదురుకాల్పులు జరపడంతో మిథున్ మృతి చెందాడని అధికారులు తెలిపారు. అతని అనుచరుడు ఒకరు తప్పించుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ హరేందర్‌కు బుల్లెట్ గాయాలయ్యాయని, అతన్ని ఆసుపత్రిలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. పోలీస్ ఇన్‌స్పెక్టర్ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నట్లు వెల్లడించారు. హర్యానా, పంజాబ్, ఢిల్లీ, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాలలో రెండు డజన్లకు పైగా హత్య, దోపిడీ, ఇతర తీవ్రమైన నేరాలలో మిథున్ నిందితుడిగా ఉన్నాడని షామ్లి పోలీసు సూపరింటెండెంట్ ఎన్‌పీ సింగ్ తెలియజేశారు.

# ఎత్తు 3 అడుగులు...

## న్యాయపోరాటం చేసి డాక్టర్ అయ్యాడు!

**మూడడుగుల ఎత్తు ఉన్నప్పటికీ వైద్యుడిగా మారిన గణేశ్ బరయ్యా**

**పొట్టిగా ఉన్నాడన్న కారణంతో ఎంబీబీఎస్ సీటు నిరాకరించిన వైద్య మండలి**

**హైకోర్టులో ఓడినా సుప్రీంకోర్టులో పోరాడి సాధించిన విజయం**

**ప్రస్తుతం ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు వైద్య సేవలు**



శరీరానికి అంగవైకల్యం అడ్డుకాదని, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు డాక్టర్ గణేశ్ బరయ్యా. కేవలం మూడడుగుల ఎత్తు మాత్రమే ఉన్న అతడు, వైద్యుడిగా సేవలందించాలన్న తన కలను న్యాయపోరాటం చేసి మరీ నెరవేర్చుకున్నాడు. ఎన్నో అవమానాలు, తిరస్కరణలు ఎదురైనా వెనకడుగు వేయకుండా, నేడు ప్రభుత్వ వైద్యుడిగా ప్రజలకు సేవ చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. గుజరాత్‌కు చెందిన గణేశ్ 2004లో గ్రోత్ హార్మోన్ లోపంతో జన్మించాడు. చిన్నప్పటి నుంచి డాక్టర్ కావాలని కలలు కన్నాడు. నీట్ పరీక్షలో మంచి మార్కులు సాధించినప్పటికీ, అతడి ఎత్తు కేవలం 3 అడుగులు మాత్రమే ఉండటంతో భారత వైద్య మండలి (ఎంసీఐ) ఎంబీబీఎస్ అడ్మిషన్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఎంసీఐ నిర్ణయాన్ని సవాలు చేస్తూ గణేశ్ మొదట గుజరాత్ హైకోర్టును ఆశ్రయించాడు. అక్కడ అతడికి నిరాశే ఎదురైంది. అయినా పట్టువదలకుండా, సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. గణేశ్ పట్టుదలను, ప్రతిభను గుర్తించిన సర్వోన్నత న్యాయస్థానం, అనుకూలంగా తీర్పు ఇచ్చింది. దీంతో అతడి వైద్య విద్యకు మార్గం సుగమమైంది. సుప్రీంకోర్టు తీర్పుతో 2019లో భావ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో గణేశ్ ఎంబీబీఎస్ సీటు పొందాడు. విజయవంతంగా కోర్సు పూర్తి చేసి, ప్రస్తుతం ప్రభుత్వ వైద్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ తన లక్ష్యాన్ని చేరుకున్నారు.

# ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంలో

# ఏకంగా 70 కోట్లతో రికార్డు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో ఆడటానికి మొత్తం 1,355 మంది ఆటగాళ్ళు నమోదు చేసుకున్నారు. వీరిలో ఐదుగురు ఆటగాళ్ళు అత్యధికంగా డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది. ఈ ఆటగాళ్ల కోసం కనీసం 60 నుంచి 70 కోట్ల రూపాయలు ఖర్చు చేయవచ్చు. ఆండ్రీ రస్సెల్, గ్లెన్ మాక్స్వెల్ వంటి పెద్ద పేర్లు ఈసారి వేలంలో లేకపోవడంతో ఈ ఆటగాళ్లు జాక్‌పాట్ కొట్టవచ్చు. కేకేఆర్ నుంచి విడుదలైన తర్వాత రస్సెల్ ఐపీఎల్ నుంచి రిటైర్ అయ్యాడు. అయితే మాక్స్వెల్ తొలగింపునకు ఎటువంటి కారణం వెల్లడించలేదు. ఈ ఇద్దరు ఆటగాళ్ళు లేనప్పుడు, ఐదుగురు ఆటగాళ్ళు గణనీయమైన డబ్బు సంపాదించవచ్చు. వారు ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..



### 1. కామెరాన్ గ్రీన్..

ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ వేలంలో అధిక డిమాండ్‌లో ఉండవచ్చు. ఈ ఆస్ట్రేలియన్ ఆటగాడు తన బ్యాటింగ్‌తో మాత్రమే కాకుండా బౌలింగ్‌తో కూడా తన సహకారాన్ని అందిస్తాడు. అద్భుతమైన ఫీల్డర్ కూడా. గ్రీన్ ప్రత్యేక సామర్థ్యం ఏమిటంటే అతను టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు ఎక్కడైనా బ్యాటింగ్ చేయగలడు. గాయం కారణంగా గ్రీన్ గత IPL సీజన్‌కు దూరమయ్యాడు. కానీ, అతను రెండు సీజన్లలో 29 మ్యాచ్‌లు ఆడాడు. ఒక సెంచరీ, రెండు హాఫ్ సెంచరీలతో సహా 41.5 సగటుతో 707 పరుగులు చేశాడు.

### 2. డేవిడ్ మిల్లర్‌పై ఫోకస్..

డేవిడ్ మిల్లర్ మరోసారి అందరి దృష్టిని ఆకర్షించనున్నాడు. ఈ ఎడమచేతి వాటం ఆల్ రౌండర్ లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భాగంగా ఉన్నాడు. కానీ, విడుదలయ్యాడు. మ్యాచ్ ఫినిషర్‌గా మిల్లర్ సాటిలేనివాడు. అతను 141 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 35.7 సగటుతో 3077 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. వేలంలో మిల్లర్ గణనీయమైన మొత్తాన్ని పొందవచ్చు.

### 3. లియామ్ లివింగ్‌స్టోన్‌పై కనక వర్షం..

గత సీజన్‌లో RCB తరపున ఆడిన లియామ్ లివింగ్‌స్టోన్ కూడా వేలంలో హాట్ ఆస్తిగా మారనున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో సిక్సర్లు కొట్టగల లివింగ్‌స్టోన్ కూడా మంచి బౌలింగ్ ఎంపిక. అతను ఆఫ్-స్పిన్, లెగ్-స్పిన్ రెండింటినీ బౌలింగ్ చేయగలడు. లివింగ్‌స్టోన్ 49 మ్యాచ్‌ల్లో 26.27 సగటు, 160కి దగ్గరగా స్ట్రైక్ రేట్‌తో 1051 పరుగులు చేశాడు.

### 4. ఇంగ్లాండ్ ఆటగాళ్ళు ఇద్దరు..

ఐపీఎల్ వేలంలో మరో ఇద్దరు ఇంగ్లాండ్ ఆటగాళ్ళు భారీగా డబ్బు సంపాదించవచ్చు. వారిలో వికెట్ కీపర్ జేమీ స్మిత్ కూడా ఉన్నాడు. అతను ఇటీవల ఇంగ్లాండ్ తరపున అనేక తుఫాన్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. స్మిత్ మిడిల్ ఆర్డర్‌లో భారీ షాట్లు ఆడే సామర్థ్యం కలిగి ఉన్నాడు. స్పిన్నర్లపై కూడా అతను చాలా బలంగా ఉన్నాడు. మరో పెద్ద పేరు ఓపెనర్ బెన్ డకెట్. డకెట్ తన తుఫాన్ ఓపెనింగ్ ఇన్నింగ్స్‌కు ప్రసిద్ధి చెందాడు. వేగంగా పరుగులు సాధించడంలో సిద్ధహస్తుడు.

# ఐపీఎల్ నుంచి రూ. 92 కోట్లు.. కట్‌చేస్తే..

# వేలం నుంచి డేంజరస్ ప్లేయర్ ఔట్..

ఐపీఎల్ 2025 మెగా వేలానికి మొత్తం 1,355 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకున్నారు. అయితే, ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ లేకపోవడంతో క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. ఆరు సీజన్లపాటు పంజాబ్ కింగ్స్ తరపున ఆడాడు.



ఐపీఎల్ 2026 వేలం డిసెంబర్ 16న జరగనుంది. దీని కోసం 1355 మంది ఆటగాళ్లు రిజిస్టర్ చేసుకున్నారు. కానీ ఆశ్చర్యకరంగా, ఐపీఎల్ నుంచి రూ. 92 కోట్లు సంపాదించిన ఆటగాడిని రిజిస్టర్డ్ ఆటగాళ్ల జాబితాలో చేర్చలేదు. ఐపీఎల్ 2026కి దూరంగా ఉండాలనే నిర్ణయంతో అందరినీ ఆశ్చర్యపరిచిన ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్వెల్ గురించి మనం మాట్లాడుతున్నాం. ఐపీఎల్ 2026 వేలంలో అతను తన పేరును నమోదు చేసుకోలేదు. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ లీగ్ నుంచి దూరంగా ఉన్నట్లు తేలిసింది.

### గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరపున..

గ్లెన్ మాక్స్‌వెల్ IPL 2025లో పంజాబ్ కింగ్స్‌లో భాగమయ్యాడు . ఫ్రాంఛైజీ అతన్ని రూ. 4.2 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, IPL 2026 వేలానికి ముందు, పంజాబ్ ఫ్రాంచైజ్ మాక్స్‌వెల్‌ను విడుదల చేసింది. మాక్స్‌వెల్ విడుదలైన తర్వాత, చాలా ఫ్రాంచైజీలు అతనిపై కన్నేశాయి. అయితే, వేలంలో నమోదు చేసుకోకపోవడం ద్వారా, మాక్స్‌వెల్ తాను IPL 2026లో ఆడనని స్పష్టం చేశాడు.

### మాక్స్వెల్ నిర్ణయం వెనుక కారణం?

ఐపీఎల్ 2026 కోసం మాక్స్వెల్ రిజిస్టర్ చేసుకోకూడదనే నిర్ణయం వెనుక గల కారణం ఇంకా వెల్లడి కాలేదు. ఐపీఎల్ 2026 వేలంలో పాల్గొనకూడదనే తన నిర్ణయాన్ని మాక్స్వెల్ ఇన్‌స్టాగ్రామ్‌లో కూడా ప్రకటించాడు. ఇది ఒక పెద్ద నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఐపీఎల్ తాను క్రికెటర్‌గా ఎదగడానికి సహాయపడింది. అయితే, వేలంలో ఎందుకు పాల్గొనలేదో ఆయన వివరించలేదు. మాక్స్వెల్ చివర్లో తన అభిమానులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖానికి 7 కుట్లు.. కట్‌చేస్తే.. 19 సిక్సర్లు, 32 ఫోర్లతో 376 పరుగులు..

## బౌలర్లకు మెంటలెక్కించిన యూవీ 2.0

**క్యాచ్ తీసుకుంటూ తీవ్ర గాయం అయింది. దీంతో ముఖంపై ఏడు కుట్లు పడ్డాయి. అయితే, అతను ఇప్పుడు అండర్-23 స్టేట్ ఎ ట్రోఫీలో బ్యాట్, బాల్ రెండింటితోనూ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకన్నాడు. దీంతో టోర్నమెంట్ హీరోగా ఎదిగాడు. ఇది యువరాజ్ సింగ్ అభిమాని, ఉత్తర ప్రదేశ్ క్రికెటర్ ప్రశాంత్ వీర్ కథ.**

క్రికెట్‌లో గాయాలు సహజం. కానీ ఆ గాయాలను లెక్కచేయకుండా, తిరిగి మైదానంలోకి వచ్చి అద్భుతాలు సృష్టించేవారే నిజమైన హీరోలు. ఉత్తర ప్రదేశ్ యువ ఆల్ రౌండర్ ప్రశాంత్ వీర్ సరిగ్గా ఇదే చేసి చూపించాడు. ఇటీవల జరిగిన మెన్స్ అండర్-23 స్టేట్ ఏ ట్రోఫీలో తన ఆల్ రౌండ్ ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు.



### ఫైనల్లో ఓడినా 'హీరో'గా నిలిచాడు..

ఈ టోర్నీ ఫైనల్‌లో ఉత్తర ప్రదేశ్ జట్టు తమిళనాడు చేతిలో ఓటమి పాలై ఉండవచ్చు. కానీ, టోర్నమెంట్ మొత్తం తన భుజాలపై మోసిన ప్రశాంత్ వీర్ మాత్రం 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచాడు. బ్యాటింగ్‌లో సిక్సర్ల వర్షం కురిపించడమే కాకుండా, బౌలింగ్‌లోనూ వికెట్లు తీసి ప్రత్యర్థులను బెంబేలెత్తించాడు.

### 19 సిక్సర్లతో విధ్వంసం..

యువరాజ్ సింగ్‌ను ఆరాధించే ప్రశాంత్ వీర్, మైదానంలో తన ఐడల్ లాగే చెలరేగిపోయాడు. ఈ టోర్నీలో మొత్తం 7 మ్యాచ్‌లు ఆడిన ప్రశాంత్, ఏకంగా 376 పరుగులు సాధించాడు. అందులో 19 భారీ సిక్సర్లు, 32 ఫోర్లు ఉన్నాయి.

# కోహినూర్ వజ్రాన్ని వదిలేసి తప్పు చేసిన ముంబై.. కట్‌చేస్తే..

## ఇప్పుడేమో ఏకంగా రూ. 30 కోట్లతో గాలం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 వేలానికి సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమం డిసెంబర్ మూడవ వారంలో జరుగుతుంది. ప్రతి సంవత్సరం లాగే, ఈసారి కూడా, ఫ్రాంచైజీల నుంచి కొన్ని ఆశ్చర్యకరమైన నిర్ణయాలు మనం చూడొచ్చు. కానీ, అంతకు ముందు, నీతా అంబానీ చేసిన ఒక తప్పు ఆమెకు సమస్యలను సృష్టించింది. IPL 2026 వేలానికి ముందు ఒక ఆటగాడిని విడుదల చేసింది. అయితే, ఇప్పుడు ఈ ఆటగాడిని సంపాదించడానికి దాదాపు 25-30 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి రావొచ్చు.

IPL 2026 వేలానికి ఇంకా 15 రోజులు మిగిలి ఉన్నాయి. ఈ కార్యక్రమం డిసెంబర్ 16న అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరుగుతుంది. ఇక్కడ ప్రతి సంవత్సరం లాగే ఆటగాళ్లకు భారీగా డబ్బుల వర్షం కురుస్తుంది. వేలానికి ముందు, డేవిడ్ మిల్లర్, శార్దూల్ ఠాకూర్, రవి బిష్ణోయ్, గ్లెన్ మాక్స్వెల్, మయాంక్ అగర్వాల్, లియామ్ లివింగ్స్టోన్ వంటి అనేక మంది స్టార్ ఆటగాళ్లను ఫ్రాంచైజీలు విడుదల చేశాయి. ఇది వేలాన్ని మరింత ఉత్సాహపరిచింది. అయితే, ముంబై ఇండియన్స్ యజమాని నీతా అంబానీ తన స్టార్ ప్లేయర్‌ను విడుదల చేయడం ద్వారా ఇప్పటికే భారీ తప్పు చేసింది.

### వేలంలో కొనుగోలు చేసేందుకు కోట్లు ఖర్చు చేయాల్సిందే..

నిజానికి, IPL 2026 వేలానికి ముందు, ముంబై ఇండియన్స్ దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు కార్బిన్ బాష్‌ను విడుదల చేసింది. ఇది ఇప్పుడు తప్పుడు నిర్ణయం అని నిరూపితమవచ్చు. గత సంవత్సరం మెగా వేలంలో అతను అమ్ముడుపోలేదు.

కానీ, లిజాద్ విలియమ్స్ గాయపడిన తర్వాత, అతని స్థానంలో కార్బిన్ బాష్‌ను జట్టులోకి తీసుకుంది. తదనంతరం, అతను సీజన్ అంతటా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. రెండు ఇన్నింగ్స్‌లలో 47 పరుగులు చేశాడు. అతను బంతితో కేవలం ఒక వికెట్ మాత్రమే పడగొట్టాడు.

### IPL 2026 కి ముందు సంచలనం..

IPL 2025లో కార్బిన్ బాష్ పేలవ ప్రదర్శన తర్వాత ముంబై ఇండియన్స్ అతనిని విడుదల చేయాలని నిర్ణయించింది. అయితే, రాబోయే వేలానికి ముందు అతను ఇప్పుడు అద్భుతమైన ప్రదర్శనతో తన సామర్థ్యాలను ప్రదర్శించాడు. నవంబర్ 30న రాంచీలో భారత్‌తో జరిగిన తొలి %ఉణ×%లో అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శనతో అతను అందరి దృష్టిని ఆకర్షించాడు.

అతను 10 ఓవర్లలో 66 పరుగులు ఇచ్చి 6.60 ఎకానమీ రేటుతో రెండు వికెట్లు పడగొట్టాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతను 51 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సర్లతో సహా 67 పరుగులు చేశాడు. కార్బిన్ బాష్ ప్రదర్శన తర్వాత, %ఖూా% 2026 వేలంలో అతన్ని కొనుగోలు చేయడానికి ఫ్రాంచైజీల మధ్య తీవ్ర పోటీ ఉండవచ్చని చెబుతున్నారు.

# అక్కడున్నది కింగ్ రా.! గంభీర్‌కు గట్టిగా ఇచ్చిపడేసిన కోహ్లి.. మీరూ చూసేయండి




ఆదివారం సాయంత్రం రాంచీలో అభిమానులు ఒక ప్రత్యేక సంఘటనను చూశారు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో భారత జట్టు తరపున 52వ వన్డే సెంచరీ సాధించి విరాట్ కోహ్లీ తన పాత ఫాంకి తిరిగి వచ్చాడు. కోహ్లీ ఇప్పుడు తన కెరీర్‌లో అద్భుతమైన దశలో ఉన్నాడు. 2027లో వన్డే ప్రపంచ కప్ ఆడతాడా లేదా అనేది అతని ఫామ్, ఫిట్‌నెస్‌పై ఆధారపడి ఉంటుంది. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ తన 52వ వన్డే సెంచరీని సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, మ్యాచ్ తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో చోటుచేసుకున్న ఒక ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

### వైరల్ వీడియోలో ఏముంది?

మ్యాచ్ ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్తుండగా తీసిన వీడియో ఒకటి ఇంటర్నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోలో, కోహ్లీ తన ఫోన్ చూసుకుంటూ, పక్కనే ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను పట్టించుకోకుండా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. గంభీర్ అక్కడే నిలబడి ఉన్నప్పటికీ, కోహ్లీ ఆయనను చూడకుండానే వెళ్లడంతో ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

### అసలు నిజం ఏమిటి?

ఈ వైరల్ వీడియో పూర్తిగా నిజం కాదు. ఇది కేవలం ఒక చిన్న క్లిప్ మాత్రమే. వాస్తవానికి, కోహ్లీ డ్రెస్సింగ్ రూమ్‌కి చేరుకున్న వెంటనే గౌతమ్ గంభీర్ లేచి నిలబడి కోహ్లీని అభినందించారు. ఇద్దరూ చిరునవ్వుతో షేక్ హ్యాండ్ ఇచ్చుకుని, ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వీడియోలు, ఫొటోలు కూడా బయటకు వచ్చాయి. సోషల్ మీడియాలో ప్రచారమవుతున్నట్లుగా కోహ్లీ, గంభీర్ మధ్య ఎటువంటి విభేదాలు లేవు. కోహ్లీ అద్భుత సెంచరీ తర్వాత గంభీర్ అతన్ని మనస్ఫూర్తిగా అభినందించారు. వైరల్ అవుతున్న వీడియో సందర్భోచితం కాదని, అభిమానులు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని స్పష్టమవుతోంది.

# ప్రభాస్ 'రాజా సాబ్' మేనియా మొదలైంది!

- ప్రభాస్-మారుతి కాంబోలో 'ది రాజా సాబ్' చిత్రం
- సినిమా రన్‌టైమ్ 3 గంటల 14 నిమిషాలు
- అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం
- 2026 సంక్రాంతికి జనవరి 9న విడుదల




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానుల్లో 'ది రాజా సాబ్' ఫీవర్ అప్పుడే మొదలైంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి వచ్చిన ఒకే ఒక్క అప్‌డేట్‌తో సోషల్ మీడియాలో సందడి నెలకొంది. అమెరికాలో అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కావడంతో సినిమా రన్‌టైమ్ బయటకు వచ్చింది. ఏకంగా 3 గంటల 14 నిమిషాల నిడివితో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండటంతో అంచనాలు అమాంతం పెరిగాయి. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షఉటింగ్ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అమెరికాలోని ప్రముఖ టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లలో ఈ సినిమా రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సాధారణంగా మారుతి సినిమాలు తక్కువ నిడివితో ఉంటాయి. కానీ, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. 'సలార్', 'కల్కి' చిత్రాల తరహాలోనే ఈ సినిమా కూడా సుదీర్ఘ రన్‌టైమ్‌తో ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని పంచనుంది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. యోగిబాబు, బ్రహ్మాజీ, మురళి శర్మ వంటి నటులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. నిజానికి ఈ చిత్రాన్ని డిసెంబర్ 2025లో విడుదల చేయాలని భావించినా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల కారణంగా 2026 సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. 2%ఐ, 3ఐ%, ఐమ్యాక్స్ ఫార్మాట్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజా అప్‌డేట్‌తో ప్రభాస్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీలో ఉండగా, త్వరలోనే ట్రైలర్, పాటల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సమంత ఆస్తుల విలువ తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే!

- దర్శకుడు రాజ్ నిడిమోరుతో సమంత వివాహం
- ఎంగేజ్‌మెంట్ రింగ్ విలువ సుమారు రూ.1.5 కోట్లు
- రూ.110 కోట్లకు చేరిన సమంత నికర ఆస్తి
- హైదరాబాద్, ముంబైలలో విలాసవంతమైన ఫ్లాట్లు
- సామ్ వద్ద ఖరీదైన కార్లు.. సొంత బ్రాండ్ తో భారీ సంపాదన



స్టార్ హీరోయిన్ సమంత తన కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఫిల్మ్ మేకర్ రాజ్ నిడిమోరును ఆమె వివాహం చేసుకున్నారు. నిన్న తమిళనాడులోని కోయంబత్తూరులో ఉన్న ఈశా ఫౌండేషన్‌లోని లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం అత్యంత నిరాడంబరంగా జరిగింది. ఈ సందర్భంగా సమంత ధరించిన ఎంగేజ్‌మెంట్ రింగ్ అందరి దృష్టినీ ఆకర్షించింది. గ్రీక్ డిజైనర్ రూపొందించిన ఈ వజ్రపు ఉంగరం విలువ దాదాపు రూ.1.5 కోట్లు ఉంటుందని అంచనా.

**రూ.110 కోట్ల ఆస్తి!**

ఇదిలా ఉంటే.. సమంత ఆస్తుల విలువ కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మనీకంట్రోల్ నివేదిక ప్రకారం.. 2025 నాటికి సమంత నికర ఆస్తి విలువ రూ.100-110 కోట్ల మధ్య ఉంటుందని అంచనా. సినిమాల ద్వారా ఆమె ఒక్కో చిత్రానికి రూ. 3 నుంచి 5 కోట్లు తీసుకుంటుండగా, బ్రాండ్ ఎండార్స్‌మెంట్ల ద్వారా ఏటా రూ. 8 కోట్ల వరకు సంపాదిస్తున్నారు. సినిమాలతో పాటు రియల్ ఎస్టేట్‌లోనూ సమంత భారీగా పెట్టుబడులు పెట్టారు. హైదరాబాద్‌లో ఆమెకు రూ.7.8 కోట్ల విలువైన ఒక విలాసవంతమైన డూప్లెక్స్ అపార్ట్‌మెంట్ ఉంది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్ తర్వాత ముంబైలో సముద్రానికి అభిముఖంగా ఉన్న 3 బీహెచ్‌కే ఫ్లాట్‌ను రూ.15 కోట్లకు కొనుగోలు చేశారు. నటనతో పాటు వ్యాపార రంగంలోకి కూడా అడుగుపెట్టిన సమంత, ఇటీవల 'సీక్రెట్ ఆల్కెమిస్ట్' పేరుతో సొంతంగా పర్ఫ్యూమ్ బ్రాండ్‌ను ప్రారంభించారు.

**సామ్‌కు విలాసవంతమైన కార్ల కలెక్షన్**

ఆమెకు విలాసవంతమైన కార్ల కలెక్షన్ కూడా ఉంది. వాటిలో ఆడి క్యూ7, పోర్షే కేమాన్ జీటీఎస్, ల్యాండ్ రోవర్ రేంజ్ రోవర్, మెర్సిడెస్ బెంజ్ జీ63 ఏఎంజీ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. ఇక సినిమాల విషయానికొస్తే, సమంత ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ కోసం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' అనే ప్రాజెక్ట్‌తో పాటు తెలుగులో 'మా ఇంటి బంగారం' అనే చిత్రంలో నటిస్తున్నారు.

# నటి సమంతతో వివాహం...

## రాజ్ మాజీ భార్య ఆసక్తికర పోస్టు

- నిన్న వివాహ బంధంతో ఒక్కటైన రాజ్, సమంత
- విశ్వంలో మనం ఒక మూలన ఉన్నామని అర్థం వచ్చేలా శ్యామలి పోస్టు
- విశ్వం చిత్రంలో చిన్న గ్రహం చూపిస్తూ, మనం ఇక్కడ జీవిస్తున్నామని పోస్టు



ప్రముఖ నటి సమంత, దర్శకుడు రాజ్ వైవాహిక బంధంతో ఒక్కటయ్యారు. వీరి పెళ్లి ఫొటోలు సామాజిక మాధ్యమాలలో దర్శనమివ్వడంతో రాజ్ మాజీ భార్య శ్యామలి స్పందించారు. ఆమె చేసిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అయింది. సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండే శ్యామలి, ఈ అనంత విశ్వంలో మనం ఒక మూలన ఉన్నామని అర్థం వచ్చేలా ఒక ఛాయాచిత్రాన్ని పంచుకున్నారు. విశ్వం చిత్రంలో ఒక చిన్న గ్రహం వైపు బాణం చూపిస్తూ, ఇక్కడ మనం నివసిస్తున్నామంటూ రాసుకొచ్చారు. సమంత-రాజ్ వివాహం తర్వాత శ్యామలి చేసిన మొదటి పోస్టు ఇది. అంతకుముందు కూడా వరుసగా పలు పోస్టులు పెట్టారు. రాజ్-సమంతల వివాహం నిన్న జరగగా, ఉదయం శ్యామలి పెట్టిన ఒక పోస్టు చర్చనీయాంశమైంది. తెగించిన వ్యక్తులు దానికి తగిన విధంగానే వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మనతో రుణం ఉన్నంత వరకే బంధాలన్నీ మనతో ఉంటాయని, రుణం తీరిన తర్వాత బంధం శాశ్వతంగా దూరమవుతుందని మరో పోస్టు చేశారు.

# రాజ్యసభ సభ్యత్వంపై కమల్ హాసన్ భావోద్వేగ స్పందన

- 71 ఏళ్లకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చినట్లుందన్న కమల్ హాసన్
- ఎంపీగా సంతకం చేశాక తల్లిదండ్రులు గుర్తొచ్చారని వెల్లడి
- తనను తాను మధ్యేవాదిగా అభివర్ణించుకున్న నటుడు




మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ ఇటీవల రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన విషయం తెలిసిందే. ఈ పదవి తనకు 71 ఏళ్ల వయసులో ప్రభుత్వ ఉద్యోగం వచ్చినంత సంతోషాన్ని ఇచ్చిందని ఆయన భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఈ అనుభవాన్ని పంచుకున్నారు. పెద్దల సభకు ఎంపీగా ఎన్నికైనప్పుడు మీ అనుభూతి ఏంటని ఓ వ్యక్తి ప్రశ్నించగా, కమల్ బదులిస్తూ ఆ క్షణంలో తన తల్లిదండ్రులు డి.శ్రీనివాసన్ అయ్యంగార్, రాజ్యలక్ష్మి గుర్తుకువచ్చారని తెలిపారు. "నేనొక స్కూల్ డ్రాపౌట్. కనీసం ఎస్ఎస్ఎల్‌సీ పాసై ఉంటే రైల్వేలో ప్రభుత్వ ఉద్యోగం వచ్చేదని మా అమ్మ ఎప్పుడూ అంటుండేవారు. ఇప్పుడు ఎంపీగా సంతకం చేశాక, నా తల్లికి ఫోన్ చేసి నాకు ప్రభుత్వ కొలువు వచ్చిందని చెప్పాలనిపించేంత గర్వంగా అనిపించింది" అని కమల్ వివరించారు. ఇదే కార్యక్రమంలో తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ, తనను తాను ఒక మధ్యేవాదిగా అభివర్ణించుకున్నారు. తన నిర్మాణ సంస్థ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ కూడా తన సైద్ధాంతిక విశ్వాసాలకు అనుగుణంగానే పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఇక సినిమాల విషయానికొస్తే, కమల్ హాసన్ చివరిగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్' చిత్రంలో కనిపించారు. అయితే ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయింది. ౦౦౦

# మౌగ్లీ' ట్రైలర్ విడుదల




యాంకర్ సుమ కనకాల తనయుడు, యువ నటుడు రోషన్ కథానాయకుడిగా నటిస్తున్న సినిమా 'మౌగ్లీ 2025'. నేషనల్ అవార్డ్ విన్నర్ సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే షఉటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఈనెల 12న విడుదల కాబోతుంది. చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది. సాక్షి సాగర్ మదోల్కర్ కథానాయిక. వైవా హర్ష ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కాలా భైరవ సంగీతం అందిస్తున్నారు.

# మరణాలను మీమ్స్‌గా మార్చడం పాపం జాన్వీ కపూర్ ఆవేదన



అతిలోక సుందరి, దివంగత శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో నెలకొన్న ఓ దారుణమైన ధోరణిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖుల మరణాలను సైతం వినోదం కోసం మీమ్స్‌గా మార్చే సంస్కృతిపై ఆమె తీవ్రంగా స్పందించారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఈ తీరు మానవ నైతికతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తన తల్లి శ్రీదేవి మరణం గురించి మాట్లాడాల్సి వచ్చిన ప్రతీసారి ఎంతో జాగ్రత్తగా ఉంటానని జాన్వీ తెలిపారు. "అమ్మ మరణాన్ని అడ్డం పెట్టుకుని పబ్లిసిటీ సంపాదించుకోవాలని చూస్తున్నానని ప్రజలు అనుకుంటారేమోనన్న భయంతో చాలాసార్లు ఆ విషయంపై మాట్లాడటానికే వెనుకాడాను. ఆ సమయంలో నేను అనుభవించిన బాధ, భావోద్వేగాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి. వాటిని మాటల్లో చెప్పలేను" అని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. ప్రస్తుత జర్నలిజం, సోషల్ మీడియా తీరు ప్రమాదకరంగా మారుతోందని జాన్వీ అన్నారు. "ఇటీవల ధర్మేంద్ర గారు చనిపోయారంటూ వదంతులు సృష్టించి, దానిపైనా మీమ్స్ చేశారు. ఒకరి మరణాన్ని మీమ్‌గా మార్చడం ఎంతో పాపం. ఈ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 2018 ఫిబ్రవరి 24న దుబాయ్‌లోని ఓ హెూటల్‌లో బాత్‌టబ్‌లో ప్రమాదవశాత్తు పడి శ్రీదేవి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆ విషాదం జరిగిన కొద్ది నెలలకే జాన్వీ బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. తల్లిని కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబాన్ని మీడియా ప్రశ్నలు, సోషల్ మీడియా మీమ్స్ మరింత వేదనకు గురిచేశాయని ఆమె గుర్తుచేసుకున్నారు.

# 'పోలీస్ స్టేషన్ మే భూత్' ప్రమోషన్ స్టిల్



ఆర్జీవీ కొత్త సినిమా 'పోలీస్ స్టేషన్ మే భూత్' నుండి తాజాగా ఒక ప్రమోషనల్ స్టిల్‌ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ ఫొటోలో రావు రమేష్, మనోజ్ బాజ్‌పేరు పోలీస్ ఆఫీసర్లుగా కనిపిస్తున్నారు. ఆర్జీవీ సుమారుగా ఐదేళ్ల తర్వాత హారర్ జోనర్‌లో తెరకెక్కిస్తున్న సినిమా ఇది. అలాగే మనోజ్ బాజ్‌పేరు సుమారు 25 ఏళ్ల తర్వాత ఆర్జీవీతో చేస్తున్న చిత్రం ఇది. ఈ చిత్రంలో జెనీలియా దేశ్‌ముఖ్, రమ్యాకృష్ణ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు.

# 12న 'పైసావాలా' విడుదల




అధ్విక్ అలియాస్ రాజేష్ బెజ్జంకి, శ్రీధర్, సృజనక్షిత, పి.అన్ను ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'పైసావాలా'. కె. నవీన్ తేజస్ దర్శకత్వం వహించారు. ఎఆర్ ఎంటర్‌టైన్మెంట్స్, ఫైవ్ ఎలిమెంట్స్ క్రియేషన్స్, వికెం మూవీస్ బ్యానర్లపై నూనెల పైడిరాజు, కె.నవీన్ తేజస్, పిజె దేవి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ట్రైలర్‌ను గీత రచయిత చంద్రబోస్ విడుదల చేసి చిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. నగేష్ గౌరీష్ సంగీతం, గౌతం వాయిలాడ సినిమాటోగ్రాఫర్, ఎంజె సూర్య ఎడిటర్‌గా వ్యవహరించారు. ఈనెల 12న ఈ సినిమా విడుదల కానుంది.

# ముగిసిన 12వ సిఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్



కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) 12వ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025 ముంబైలోని జుహూ జేడబ్ల్యూ మారియట్ హెూటల్‌లో సోమ, మంగళవారాల్లో రెండురోజులపాటు జరిగింది. అన్ని రాష్ట్రాలకు చెందిన సినీ రంగ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సర్దైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ, స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, అమెరికాకు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్, బిఈఎస్ స్పేస్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులతో డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఒయు భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి.రాకేష్ తదితరులు హాజరయ్యారు. వీరితో రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎపి టూరిజం కార్పొరేషన్ ఎండి ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకొచ్చారు. సినిమా రంగంలో పెట్టుబడులకు సిద్ధమని, త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు వస్తామని రవి వివరించారు.

**త్వరలో సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ**

'రాష్ట్రంలో సాహస, ఆధ్యాత్మిక, తీరప్రాంత, ఫిల్మ్ టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేస్తాం. విశాఖపట్నం, తిరుపతి, గండికోట, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, అరకు లోయలను యాంకర్ హబ్‌లుగా గుర్తించి అభివృద్ధి చేయబోతున్నాం. యానిమేషన్, గేమింగ్, విఎఫ్ఎక్స్ రంగాల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదగడానికి, ఎఐ, ఎక్స్ఆర్ టెక్నాలజీలు, క్లౌడ్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి పెట్టి ఆంధ్రప్రదేశ్‌ను సృజనాత్మక పరిశ్రమల కోసం 'ఆంధ్ర వ్యాలీ'గా మారుస్తాం. ప్రొడక్షన్ నుంచి ఎగ్జిబిషన్ వరకూ, సినిమా షఉటింగ్‌ల కోసం అనుమతులను సులభతరం చేసే లక్ష్యంతో కొత్త 'సమగ్ర కొత్త ఫిల్మ్ టూరిజం పాలసీ'ని త్వరలో తీసుకురాబోతున్నాం. ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలి. ఎపి టూరిజం కొత్త పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీల గురించి వివరించాం. ప్రపంచంలోని పలు దేశాల ఇన్వెస్టర్లతో మాట్లాడాం. రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని కోరాం. త్వరలోనే వస్తామని హామీ ఇచ్చారు. రెండు రోజుల సమ్మిట్‌లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టడానికి ఆసక్తి చూపారు. ప్రత్యేకించి వైజాగ్‌లో డిజిటల్ స్టూడియోల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు' అని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339